పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిస్టర్డ్)

पद्मशाली युवक संघ, मुंबई (रजिस्टर्ड)

PADMASHALI YUVAK SANGH, MUMBAI (REGD.)

ఎప్రిల్ - అక్టోబర్ - 2015

# పద్మ ప్రకాశం

పద్మశాలి కులబాంధవుల అర్ధవార్షిక ప్రారంభ పత్రిక



## ధర్మకర్తల సమితి



- గాడిపెల్లి గణేశ్ – ట్రస్టీ - చైర్మన్
- ఆనబత్తుల ప్రమోద్ – మెనేజింగ్ ట్రస్టీ
- బుదారపు రాజారాం – ట్రస్టీ
- ముశం నారాయణ – ట్రస్టీ
- పాపని సుధర్శన్ – ట్రస్టీ
- శ్రీమతి బోగ కళావతి – ట్రస్టీ

## కార్యవర్గ సమితి



- కోడి చంద్రమౌళి – అధ్యక్షులు
- పొన్న శ్రీనివాసులు – ఉపాధ్యక్షులు
- శ్రీమతి సీత రాధ – ఉపాధ్యక్షురాలు
- కస్తూరి సుధాకర్ – ప్రధాన కార్యధర్శి
- గంజి మల్లేశ్ – సహాయ కార్యధర్శి
- దోర్నాల మురళీధర్ – సహాయ కార్యధర్శి



- శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి – సహాయ కార్యధర్శిని
- జిల్లా పురుశోత్తం – కోశాధికారి
- బోడ శ్రీనివాస్ – సహాయ కోశాధికారి
- చిలివేరి మహేంద్ర – కార్యవర్గ సభ్యులు
- దేవల్ల రామచంద్ర – కార్యవర్గ సభ్యులు
- కైరంకొండ శ్రీనివాస్ – కార్యవర్గ సభ్యులు



- కైరంకొండ వెంకటేశ్ – కార్యవర్గ సభ్యులు
- లక్షెట్టి రవీంద్ర – కార్యవర్గ సభ్యులు
- మహేశ్వరం చంద్రశేఖర్ – కార్యవర్గ సభ్యులు
- మార్గం మల్లేశం – కార్యవర్గ సభ్యులు
- తిరందాస్ అమరేంద్ర – కార్యవర్గ సభ్యులు
- ద్వావరశెట్టి నర్సయ్య – కార్యవర్గ సభ్యులు

## మహిళ మండలి



- శ్రీమతి బోగ కళావతి – అధ్యక్షురాలు
- శ్రీమతి ఆనబత్తుల నిర్మల – ఉపాధ్యక్షురాలు
- శ్రీమతి సీతా రాధ – కార్యదర్శి
- శ్రీమతి శ్యామల కరుణ – సహాయకార్యదర్శి
- శ్రీమతి పున్న లావణ్య – సహాయకార్యదర్శి
- శ్రీమతి సంగిశెట్టి భాగ్యలక్ష్మి – కోశాధికారి
- శ్రీమతి కర్నాటి పూర్ణిమ – సహాయ కోశాధికారి
- శ్రీమతి ఆనబత్తుల విమల – సభ్యురాలు



- శ్రీమతి చిందం వనిత – సభ్యురాలు
- శ్రీమతి అల్లె తేజస్వి – సభ్యురాలు
- శ్రీమతి ఇడం దేవిక – సభ్యురాలు
- శ్రీమతి గంజి రమ్య – సభ్యురాలు
- శ్రీమతి కైరంకొండ ఈశ్వరమ్మ – సభ్యురాలు
- శ్రీమతి కర్నాటి నిర్మల – సభ్యురాలు
- శ్రీమతి సంగెపు వజ్రమ్మ – సభ్యురాలు
- శ్రీమతి వడ్డేపల్లి త్రివేణి – సభ్యురాలు

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిస్టర్డ్)

# पद्मशाली युवक संघ, मुंबई (रजिस्टर्ड)

# PADMASHALI YUVAK SANGH, MUMBAI (REGD.)



Plot No. 41, Sadanand Jadhav Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai - 400 014 Tel.: 24133543 / 24109648

E-mail : padmashaliyuvaksangh@gmail.com www.padmashaliyuvaksangh.org



# పద్మ ప్రకాశం

**ఎప్రిల్ - అక్టోబర్ - 2015**

సంపుటి - 1 ● సంచిక - 1



## సంపాదకీయ వర్గం

**శ్రీ బుదారపు రాజారాం**

**శ్రీ తిరందాస్ సత్యనారాయణ**

**శ్రీ ముశం నారాయణ**

## ప్రకాశకులు

**పద్మశాలి యువక సంఘం,**
**నాయిగాం**

**గాడిపెల్లి గణేశ్**
ట్రస్టీ - చైర్మన్

**ఆనబత్తుల ప్రమోద్**
మేనెజింగ్ ట్రస్టీ

**కోడి చంద్రమౌళి**
అధ్యక్షులు

**కస్తూరి సుధాకర్**
ప్రధాన కార్యదర్శి


## ఈ సంచికలో....


- ⇨ జరిగిన కార్యక్రమాలు
- ⇨ జరుగుతున్న కార్యక్రమాలు
- ⇨ కవితలు, కథలు
- ⇨ వింతలు విశేషాలు
- ⇨ వ్యాసాలు.... వార్తలు
- ⇨ జోక్సు.... కార్టూన్‌లు...


ఇంకా... మీకు నచ్చేవి...
మీరు మెచ్చేవి...!

## సంపాదకీయం

### పద్మశాలి కులభాంధవులకు శ్రీ మన్మదనామ సంవత్సర శుభాకాంక్షలు.

పద్మశాలీయులు తమ జీవనోపాదికై స్వరాష్ట్రాన్ని విడిచి ముల్లెమూట నెత్తిన పెట్టుకొని ముంబయికి శతాబ్దం క్రితం వలస వచ్చియున్నారు. బట్టల మిల్లులలో పనిచేస్తు బీదరికం నుండి బయటకు వచ్చే ప్రయత్నంలో శ్రమిస్తు తన అస్తిత్వాన్ని తన మాతృబాషని మరచి జ్ఞాతి సంస్కృతిని పూర్తిగా విస్మరించినారు. ఇటువంటి అగమ్యగోచర వాతావరణంలో కొందరు పెద్దలు సాహసించి మన కులం యొక్క సాంప్రదాయాన్ని కాపాడుటకై పద్మశాలీయులు నివసించు ఆయాప్రాంతాలలో సమావేశంలు ఏర్పరచి ఐక్యత పెంపొందించే ఉద్దేశములలో సార్వజనిక గాయత్రి ధారణం, ఉగాది పచ్చుడి పండగ, దసరా పండగలాంటి ఉత్సవాలను జరుపు కొనుటకై ప్రోత్సహించినారు. తత్పలితంగా పాండిలు ఏర్పడినవి. పరస్పర కలహాలను పంచాయితీల ద్వారా పరిష్కరించుట, అనాదిగా వస్తున్న మూఢాచారాలను పాటించుటకే పరిమితమై ఎవరికి వారే యమునాతీరే అనే విధంగా పండిలు, అనైక్యతకు దారి తీస్తున్న తరుణంలో పద్మశాలి జ్ఞాతి యేతర వారితో సమానంగా గౌరవప్రతిష్టలు లభించాలని గవర్నమెంటు ద్వారా లభించు సదుపాయాలను పొందుటకై సామాజిక చైతన్యం, కులాభివృద్ధిని అభిలషించు వారు అనేక ప్రాంతాలలో పద్మశాలి కులసంఘాలు ఏర్పరచు కున్నారు. ఆ దిశలో 1938 సంవత్సరములో నాయిగాం, దాదర్ ప్రాంతములో పద్మశాలి యువక సంఘం వెలసినది.

ఈ అభ్యుదయ ఆశయాలతో వెలసిన పద్మశాలి యువక సంఘమునకు ఒక స్థాయి స్థలం ఎంతైనా అవసరమని భావించి నాటి స్థానిక పెద్దలు ప్రభుత్వం దారా అనేక ప్రయత్నాలుచేసి స్థలం సేకరించినారు. ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి చేసిన కృషిఫలితంగా ఈనాడు ముంబయి నగరంలో పద్మశాలి కులజులు అభిమానంతో చెప్పుకోదగ్గ భవ్య భవనము, నయిగాం, దాదర్‌లో పద్మశాలి యువక సంఘం భవనంగా విరాజిల్లుతున్నది. మన కుల వికాసానికి ఉపయోగ పడేలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి సంఘ ఆశయాలను పూర్తి చేయుటంలో అగ్రగామిగా యున్నది. 2013 సంవత్సరంలో అమృతోత్సవ వేడుకలు షణ్ముఖానంద హాలులో వైభవంగా జరుపుకొని భాషేతర సోదరుల సమాజాలలో ప్రత్యేక గుర్తింపు సంపాదించియున్నది.

సంఘం అవిర్భవించిన రోజును పుట్టిన రోజుగా ప్రతి సంవత్సరము జరుప వలయునని నిర్ణయించినాము. ఇట్టి పండుగ సందర్భముగ సంఘానికి తన్ మన్ ధన్ అర్పించి అకుంఠిత దీక్షతో త్యాగం చేసి సంఘ పురోభివృద్ధికి శ్రమించి పాటుపడిన జేష్ట సంఘ సేవకులకు గౌరవ బిరుదు ప్రధానము చేయ దలచినాము. మన పద్మశాలి కుల ముకుటంగా నిలచిన **"శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ"** గారి పేరుతో స్మారక బిరుదును మరియు మెమెంటోను తేది 17.04.2015 శుక్రవారం జరుగు సంఘం 77వ వార్షిక (పుట్టిన) రోజు వేడుకలలో ప్రధానం చేసి సత్కరింపబడును.

ఇట్టి వేడుకలలో సఘం ఆధ్వర్యములో **"పద్మ ప్రకాశం"** అను పేరుతో ఒక అర్ధ వార్షిక పత్రిక ప్రారంభించు చున్నాము. ఈ పత్రిక చిరకాలము నడుచుటకు మీరందరు ఆదరించ గలరని కోరుచున్నాము.

ధన్యవాదములతో.....

**సంపాదకీయవర్గం...**

# ముందు మాట

**సంఘ సభ్యులకు, పెద్దలకు నమాస్కారములు !!!**

**"భగవదర్పిత శరీరమే సార్థకమని తలంపు"** పరుశురాముడి సూక్తి

ఈ శరీరాన్ని యిచ్చినందుకు మనము భగవంతునికి ఋణపడి యున్నాము. ఆ ఋణం ఏలా తీర్చు కోవాలి? మానవ సేవే మాధవసేవ తోటి మానవులకు మనతో అయినంత సేవ చేసి భగవంతుని ఋణాన్ని తీర్చు కోగలము. మానవ సేవ ద్వారా సంఘం బాగు పడుతుంది సంఘం అంటే సమూహం. ప్రాణకోటిలో ఒక్క మానవుడే సంఘ జీవితాన్ని అభిలషిస్తాడు. కాబట్టి సంఘానికి సేవచేయడం మన కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని నేరవేర్చుతు మానవసేవలో తన పాత్రను నిర్వర్తించుట తన ధర్మం.

ఎన్నో సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వర్తించుటకై వెలసినాయి. పద్మశాలి యువక సంఘం తన వంతుగా మానవ సేవపట్ల తన ధర్మాన్ని నిర్వర్తిస్తున్నది. ఈ సంఘం చేపట్టిన సేవాకార్యక్రమాల ద్వార సంఘ సభ్యులకు ఎక్కువగా ఉపయోగ పడుతున్నాయి. అందులో కొన్ని కార్యక్రమాలు ఇవి –

మన సంఘ ఆశయాలను పూర్తిచేయటకు జరుపుచున్న కృషిల మూలంగా ఈ క్రింది పనులు నిర్వర్థించు చున్నాము.

1. అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన మరియు భీద విద్యార్థులకు ఉపకార వేతనములు మరియు గుణగౌరవ బహుమతులు ఇచ్చుట.
2. ఉచిత ఉన్నత విద్య మరియు ఉద్యోగములు పొందుటకు మార్గదర్శక శిబిరాల నిర్వహణ.
3. ప్రి–ప్రైమరి పాఠశాల, నర్సరి, కే.జి. క్లాసెస్ అన్ని సౌకర్యములతో నడుపుచున్నాము.
4. సాంస్కృతిక కార్యకాలాపాలను ప్రోత్సహించుటకు సంగిత, నృత్య మరియు చిత్రకళ క్లాసులు నిర్వహింప బడుచున్నది.
5. వార్తా పత్రికలు మరియు పీరయోడికల్స చదువుటకు ఉచిత గ్రంథాలయము నిర్వహణ.
6. ఉచిత యోగ మరియు వైద్య శిభిరాల నిర్వహణ, ఉచిత చికిత్స మరియు ఔషదములు వితరణ.

మేము చేస్తున్న కార్యక్రమాలు విజయ వంతం కావాడానికి సంఘ సభ్యులు మాకు ఉత్సాహన్నియిస్తున్నందుకు మా కార్యవర్గం తరపున సభ్యులందరికి ధన్యవాదములు తెలుపుచు మీ సలహా సహాకారాలు ఎల్లప్పుడు అందిస్తారని ఆశిస్తున్నాము

ధన్యవాదములతో.....



**కోడి చంద్రమౌళి**
అధ్యక్షులు

**కస్తూరి సుధాకర్**
ప్రధాన కార్యదర్శి



# పద్మశాలి వంశ చరిత్ర

**భారత దేశములో అనేక కులములు, గోత్రములు యున్నప్పటికి అందులో ఒకటైన మన పద్మశాలి వంశమునకు చరిత్ర యున్నది. శ్రీ భృగుమహర్షి, మృకండు మహర్షి, మార్కండేయ మహర్షి భావనాఋషి మొదలగు ఋషి వర్యులైన వంశము మనది. మహా విష్ణువు నాభినుండి ఉద్భవించిన చతుర్ముఖుడైన బ్రహ్మదేవుడు.**

బ్రహ్మ మానసపుత్రులు, 1. భృగు, 2. మారిచి, 3. అంగీరస, 4. పులస్త్య, 5. కృతు, 6. అత్రి, 7. దక్ష, 8. పులహ, 9. విశిష్ట, అను నవబ్రహ్మలు అందులో ప్రథముడు భృగు మహర్షి. ఇతడు త్రిమూర్థుల గుణ గణములను పరీక్షించిన శక్తి సామర్థ్యములు గలవాడు. ఈయన మొట్ట మొదట జ్యోతిష శాస్త్ర పితామహుడు. హైందవ ధర్మశాస్త్ర ప్రవర్తకుడు, ఋషిశ్రేష్టుడు. మొట్ట మొదటి జ్యోతిషగ్రంథము 'భృగుసంహిత' గ్రంధకర్త ఇందులో అనేక రకముల జాతకములు పొందు పరచ బడ్డాయి. హిందు ధర్మ శాస్త్ర ధర్మములు, నియమములు అన్న ప్రాసనతో మొదలుకొని వివాహ సన్యాస, గృహస్థాశ్రమము, బిక్షాటనాది సర్వధర్మములు, చాతుర్వర్ణ భేదములు, రాజ్యాధికార ధర్మము, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యాధి ధర్మములు పొందు పరచబడిన మొట్టమొదటి స్మృతి "మనుస్మృతి"ని కూడ రచించాడు.

భృగు మహర్షి దక్షప్రజాపతి పుత్రికైన ఖ్యాతిని వివాహము చేసుకున్నాడు. వీరికి ధాత మరియు విధాత అని ఇద్దరు కుమారులు. మహాలక్ష్మి అనే కుమార్తె కలిగారు మహాలక్ష్మిని విష్ణుమూర్తికి ఇచ్చి వివాహము చేసినారు. ధాత అయతిని వివాహం చేసుకున్నాడు. వీరికి ప్రాణుండు అనే కుమారుడు కలిగినాడు ఈయన బ్రహ్మ చర్యదీక్ష తీసుకున్నాడు.

విధాత నియతీ దేవిని వివాహము చేసుకున్నాడు. వీరికి మృకండు మహర్షి పుత్రుడు జన్మించెను. మృకండు మహర్షికి మరుధ్వతీ దేవితో వివాహం జరిగినది. వీరికి సంతానము లేక మహామహులకే దర్శనము లభించని శంకరుని గురించి ఘోర తపంబు బొనరించి కైలాసపతిని దర్శించుకొని వరంబొందగా వీరికి శ్రీ మార్కండేయుడు జన్మించెను.

అల్పాయుషుడని తెలుసుకొని శ్రీ మార్కండేయుడు అఖండ తపోప్రభావముతో చతుర్దశలోక భీకరుండైన ధండధరున్నెదురించి శంకరునిచే మృత్యుంజయుడై చిరంజీవుడు గా వరంబు నొందెను. ఇతడు సకల వేదశాస్త్ర పారంగతుడు, మహా భక్తా గ్రేశ్వరుడు, అనేక కల్పములు చూసిన వాడు (కల్పం – 430 కోట్ల సంవత్సరాలు) కాలువాసురుడు అనే రాక్షసుడి అకృత్యాలు తట్టుకోలేక దేవతలు, ఋషులందరు మహావిష్ణువును ప్రార్థించగా తన వంశస్థుడు అయిన మార్కండేయుని యజ్ఞం చేయవలసినదిగా కోరుతారు. బ్రహ్మచారి అయిన మార్కండేయు డికి అగ్నిదేవుని పుత్రిక అయిన ధూమ్రావతీ దేవిని ఇచ్చి వివాహం చేశారు. మార్కండేయుడు తన తపోబలముచే సకల దేవతల సమక్షములో హెూమం చేయగా విష్ణువు అంశగా చేతిలో సహస్రదల పద్మం ధరించి, మహా తేజస్సు కలిగిన మానవోత్తము డు ఉద్భవించాడు. ఈయనకు నారాయణుడి భావనకు రూపం అయినందున భావనారాయణ అను నామకరణం చేసిరి. బ్రహ్మ సకల వేదములు ఉపదేశించాడు. విష్ణువు వేదశ్రేష్ట అను నామం బహూకరించాడు. సూర్యదేవుని పుత్రిక అయిన భద్రావతీ దేవిని వివాహం చేసుకున్నాడు. మొట్ట మొదట కార్యంగా వస్త్ర నిర్మాణం చేసి దేవతల, మానవుల నగ్నత్వం నుండి విముక్తి కోరగా. భావనారాయుణుండు విష్ణుమూర్తి నాభియందలి పద్మతంతువులు తీసుకొని ఋగ్వేదం, అధర్వణ వేదం, పడుకవేద సారమున యంత్ర సృష్టి చేసి భార్య సమేతుడై మణిద్వీపమందు వస్త్ర నిర్మాణం చేసాడు. తయారు చేసిన వస్త్రాలను లక్ష్మీ నారాయణులకు సమ ర్పించగా ఆనందభరితులై పద్మబ్రహ్మబహూత్తమ అను బిరుదాంకితం చేసిరి. బ్రహ్మ సరస్వతీలకు




సమర్పించగా ఆనందముతో అరవైనాలుగు సారస్వతములను అందించారు. పరమేశ్వరుడు మాత్రం పులిచర్మము కోరగా శరవిల్లు అమ్ములు ధరించి పులులను వేటాడి పులి చర్మం నఖ-శిఖ పర్యంతరము శుభ్రం చేసి సమర్పించాడు. గౌరీదేవి - శాంభవీ విద్య అందించగా పరమేశ్వరుడు పులి వాహనం, పులి ధ్వజం అందించాడు. సకల దేవతలకు మానవాళికి వస్త్రాలను అందించగా ముప్పై రెండు బిరుదులచే సత్కరించారు. పద్మ బ్రహ్మగా ఋషి శ్రేష్ఠునిగా అనేకములైన బిరుదులు సొంతం చేసుకున్నాడు. మాన రక్షణకై వస్త్ర నిర్మాణ వ్యాప్తి కొరకు విష్ణువునూరు పద్మములు సంతానముగా అందించగా వారే నూరు గురు పద్మశాలి గోత్ర పురుషులుగా, పద్మశాలీలుగా గుర్తింప బడు దురని దేవతల సమక్షములో శ్రీమహావిష్ణుమూర్తి ఆశీర్వదించిరి.

శ్రీ భావనాఋషి భద్రావతీ దేవికి కల్గిన తన నూరుగురు కుమారులకు వస్త్ర నిర్మాణ కౌశల్యమును నేర్పించిరి. వీరు వస్త్రాలను తయారు చేసే వృత్తిని ఎన్నుకొని పద్మశాలీల గోత్రాలకు గోత్ర ఋషులైరి. వీరి సంతానమే మన పద్మశాలి వంశం.

కాలువాసుర రాక్ష సంహారమునకు తన నూర్గురు కుమారులతో కలిసి యుద్ధం చేయగా కాలువాసురుని రక్తపు బిందువు నుండీ మరొక రాక్షసుడు ఉద్భవించు చుండగా పులి సహాయముతో రక్తం నేలపై పడకుండ పులి నాకు తుండగా మహా పోరాటములో మహా నారాయణాస్త్రం ఉపయోగించి గెలిచాడు.

అపుడు సకల దేవతలు సంతోషం పొందారు. మహా విష్ణువు ఆశీర్వదించి మీ వంశంబున పుట్టిన వారందరు నా వంశీయులు, నా మతం వారే అవుతారు. బ్రహ్మణత్వంతో పాటు బహోత్తమమైన మానప్రాణములు కాపాడె వస్త్ర నిర్మాణం చేసినందున బ్రాహ్మణోత్తములుగా, విష్ణు వంశీయులుగా, భృగు బ్రాహ్మణులుగా, సనాతన శ్రీ వైష్ణవులుగా, అగ్ర పూజ్యులుగా సకల కార్యములలో అగ్ర తాంబూలం అందుకుంటారు అని మహా విష్ణువు ఆశీర్వదించెను.

పద్మం అనగా తామర పద్మం లేదా కమలం శాలియనగా పట్టువస్త్రం. పద్మశాలీయనగా పద్మము నుండి ఉద్భవించిన బ్రహ్మ అని అర్థం. పద్మశాలి అను పదమునకు భౌతికంగా విజ్ఞానం అని అర్థం. ఒకానొక పురాణగాథ ప్రకారముగా తిరుపతిలో మంగాపురానికి చెందిన పద్మావతి (తిరుపతి వెంకటేశ్వరుని భార్య) తాను పద్మశాలి కుమార్తెనని చెప్పుకున్నట్లుగా సాక్ష్యం తామ్ర పత్రములో యున్నట్లుగా ధృవీకరించ నైనది.

ఇట్టి వంశములో పుట్టిన వారము పద్మశాలియని చెప్పుకొనుటకు మనకెంతో గర్వకారణం.

సేకరణ - తిరందాస్ సత్యనారాయణ

* * *

## సంఘ సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గాని మారితే వెంటనే మాకు రాసి పంపండి
- పద్మ ప్రకాశం ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు తగిన వాటిని అవసరం వస్తే చిన్న చిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్య లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు పొందినట్లయితే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి, అవసరమనుకుంటే ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.



# అలమేలు మంగమ్మ సాక్ష్యము

**అలవేలు మంగమ్మ (లక్ష్మీదేవి) తాను పద్మశాలి వారి యింటి ఆడుబిడ్డనని స్వయముగా సాక్ష్యమిచ్చిన (ప్రకటించిన) విషయమును గూర్చి పద్మశాలి సంభవులు వ్రాసి యిచ్చిన దాన పత్రము నకలు మెకంజి దొరవారు సేకరించిరి. ఆ సేకరించిన మకంజికైఫి యత్తును 1972లో తమిళనాడు గవర్నమెంటు వారు ప్రకటించి యున్నారు. "కడప శిలాశాసనములు వగైరా" అను గ్రంథములో 824 వ పుటలో చిట్టీ వేలు తాలూకా లోని కొన్ని దాన పత్రములు నకళ్లు అను శీర్షికతో ప్రకటించిన దాన పత్రము దిగువ పొందు పరచడమైనది.**

## దాన పత్రము

"శ్రీ మదలమేలు మంగా మనోహర శ్రీ వేంకటరమణ బహుపరాకు.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు 1463 అగు నేటి శుభకృత్తునామ సంవత్సర మాఘ శుద్ధ 15 మీలు గురువారం దీనికి సరియైన క్రీ. శ. సంవత్సరం 1541 అగును. శ్రీమతే రామానుజాయనమ.

శ్రీ మద్వేద మార్గ ప్రతిష్ఠాపనాచార్య ఉభయ వేదాంత ప్రవర్తకులైన తాళ్ళపాక అన్నమాచార్య పాత్రులను, తిమ్మార్య పుత్రులును, అయిన తాళ్ళపాక చిన్నన్న గారికి ఛప్పన్న (యాభైయారు) దేశంబులంగల పద్మశాలి కులసంభవులు వ్రాయించి యిచ్చిన పరుషాశన, తామ్రశాసన క్రమ మెట్లన్నను. శ్రీ మన్నారాయణుని నాభికమలంబున చతుర్ధశభువన నిర్మాణ సకల భూత చరాచర ప్రపంచోత్పత్తి హేతు భూతుండైన చతుర్ముఖుండైన బ్రహ్మ దేవుడుద్భవిల్లె. ఆ బ్రహ్మకు మానసపుత్రుండైన భృగుమహామునీంద్రుడుద్భవిల్లె. ఆ భృగువునకు ధాత-విధాతకు మృకండుడను మహామునీంద్రుడుద్భవిల్లె. మృకండునకు మార్కండేయుడుద్భవిల్లె. ఆ మార్కండేయునకు ఆయోని సంభవుండైన భావనార్షి తద్వేదాగ్నికుండ మధ్యంబున నుద్భవిల్లె. ఆభావనాఋషి యంశంబున సకల సురా సుర మనుష్యగుహ్యకాభి మాన రక్షకులయిన పద్మశాలి సెట్లు వెక్కంద్రు-కాలువా సేన శిర ఖండనులున్నూ, కార్పా సతంతు వస్త్ర నిర్మాణులున్నూ, శ్రీ మన్నారాయణుని నాభికమలంబున తంతువులు గైకొని శృంగార పరుండైన నారాయణునకు పీతాంబరమున్నూ, లక్ష్మీదేవికి లక్ష్మీనారాయణంచు పుట్టమున్ను, ఈశ్వరునికి పులి వన్నె పుట్టమున్ను పార్వతికి గహక్షుల పుట్టమున్ను, బ్రహ్మకు పాపులివన్నె పుట్టమున్ను, సరస్వతికి సన్నవోలు పుట్టమున్ను, మన్మధ రతీదేవులకు లతావిచిత్రములైన పుట్టములున్న, విఘ్నేశ్వరునకు గురుడవన్నె పుట్టమున్ను, భైరవునకు బద్దెల పుట్టమున్ను, ఋషులకు మునులకు త్రయాత్రింశత్కోటి దేవతలకు యోగ్యంబులయిన పుట్టంబులు నిర్మించి యొసంగిన అపుడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు మెచ్చి యిచ్చిన బిరుదావళ్లు-కనక దండె, అందలి కాళంగి, ఆడవం, వింజామరలు, పంచమహావాద్యంబులు, అక్షయుతూణీరాలు, పులి టెక్కెములు, గరుడ ధ్వజంబులు, స్వర్ణాల గరిగె, ముత్యాల గొడుగులు, కుంచె, కాళంజి, కనక జుందెము బ్రహ్మవిష్ణు మహేశ్వరుల చేతగైకొన్న సాహస వీరులున్ను, కోరమీ సంబులుగల కొదమ సింహములున్ను రూపకందర్పులున్నూ, ఆడితప్పని వారున్ను, పలికి బొంకని వారున్ను, శ్రీ కాంచి క్షేత్ర వీరపుంగవులును, నూట ఎనిమిది దివ్వతిరుపతులయందు ధ్వజా పటారోహణ, రాజవీధి మంటప తలంబ్రాలు, మంటప మంగళ సూత్ర దివ్యభరణ వస్త్ర కైంకర్య పరులున్న........

కులవ్యవహార విజయులున్ను, భావనాఋషి భద్రావతీ కన్యా గర్భ పూర్ణోదయ చంద్రులున్ను, హరికి అత్తవారున్ను, లక్ష్మీదేవికి పుట్టింటి వారున్ను, మాతృవంశంబున సూర్యునికి మనుమలున్ను, పితృవంశంబున బ్రహ్మకు మనుమలున్ను, ఉపనయన సంధ్యా గాయిత్రీ మంత్ర ప్రవీణులున్ను, మార్కండేయ గోత్రోర్భవులున్ను... అయిన యాభై ఆరు దేశాల పద్మశాలి సెట్లు, లక్ష్మీదేవి దక్షిణముఖమండప మందు వ్రాయించి యిచ్చిన ధర్మశాసనం క్రమ మెట్లన్నను. దేవర వారు మాకు గురువులు గనుక, దేవర వారికి మేము ప్రియ శిష్యులం గనుక జాంద్ర వారున్నూ, మేమున్నూ వివాదపడి లక్ష్మీదేవి పుట్టింటి వారు తమని మా జాతి వారున్ను వివాదపడి మీ సమ్ముఖానకు వస్తిమి గనుక అప్పుడు.... జాంద్ర వారిని మమ్ములను ఆలమేలుమంగా పురానకు వెంట బెట్టుకుని పోయి అపుడు పురుషోత్తమరాయల సమక్షమున సకలమైన ప్రజలు వింటూ వుండగా, ఆలమేలు మంగమ్మ చేత తన పుట్టింటి వారు పద్మశాలి వారని పలుకరించి మా కార్యం నిర్వాహకం చేసి మా కులం ఉద్దరిస్తిరి గనుక అపుడు పురుషోత్తమ రాయలచేత మాకు బిరుదులు, గండ పెండేరం, సింహ తలాటం, వింజామరలు ఇప్పించి భట్టులచేత కైవారంచేయిస్తిరి గనుక–అప్పుడు దేవర వారికి పదివేల వరహాలు పాదకానుక యిస్తిమి.....

ఇది మారాజీన ఆకాశవాణి, భూదేవి, సూర్య చంద్రాదులు, అలమేలు మంగమ్మ వీరల సాక్షిన వ్రాసియిచ్చిన దాన పత్రికా.

అని దాన పత్రము మెకంజికై ఫీయుత్తులో యున్న మేరకు వ్రాయడమైనది. ఈ దాన పత్రము ప్రకారము తాళ్ల పాక చిన్నన్న గారి సన్నిధానమున అలుమేలు మంగమ్మ తాను పద్మశాలి వంశసంజాతనని చెప్పినట్లు స్పష్టమగుచున్నది.

(కీ. శే. గుంటక నర్సయ్య పంతులు గారు రచించిన భృగ్వాదులు అను సంక్షిప్త పద్మశాలి వంశ చరిత్ర పుస్తకము నుండి సేకరించబడినది.)

* * *

## కవిత శీర్షిక

# "సంఘం"

(ఒక సాంఘిక కవిత)

అంగరి నరేష్, మీరారోడ్
8976400282

కలిసి ఉంటె కలదు సుఖం
ఏకాకిగ ఉంటె ఏమానందం
నలుగురితో నడిస్తె బాట
జట్టుతో ఆడితె ఆట
స్వరాన్ని కలిపి పాడితె పాట
సంఘటితం కలిగించె మాట

ఎవరితో లేకుంటివి జంటగ
ఎక్కడో నీవుంటివి ఒంటిగ
నీవుకాదు, నేనుకాదు
మనముంటేనే సంఘం
సంఘమంటె గుప్పిడి
విప్పుకొంటె విడి విడి
సంఘమంటె ఐఖ్యమత్యం
సంఘమంటె కులశక్తి
సంఘమంటె ఆత్మబలం
సంఘమంటె అభిమానం
సంఘమంటె మన సాహిత్యం
సంఘీక, సాంస్కృత, విద్య విజ్ఞాన
ఆరోగ్య, క్రీడ, సంగీతం మరియు
నృత్య నాట్యం లాంటి లలిత కళలను
సజీవంగ నిలిపె పవిత్రమైన సంఘాలయం
సంఘమంటె, సభ్యులు
నాటిన మొక్కకు బదులు
అండదండయనె సంరక్షణ ఛాయనిచ్చు
మహా వృక్షము
సంఘమంటె దోసుకునె ముఠాలాంటిది కాదోయ్
సంఘమంటె దౌర్జన్యాయన్ని ఎదురుకొనె కవచమోయ్
సంఘమంటె ప్రగతి మార్గాలకు మహా మార్గం లాంటిదోయ్
సంఘమంటె కాదు చులకన
సన్మానించుడు ప్రతికుల వ్యక్తి ధర్మమోయ్
పది మందికి ఉపకారియే పద్మశాలి
ఈ కులంలో జన్మించిన ఓ భాగ్యశాలి!
కానీకు ఎన్నడు ప్రగతిలో భంగము
కల కాలం వర్దిల్లని నైగామ్ పద్మశాలి యువక సంఘం.

* * *

**ఓ చిన్న మాట**

నలుగురికి ఉపయోగ పడుచూ, నలుగురిచే ఉపకారము పొందుచు జీవించుటే మనిషి ధర్మం, "పరోపకారం ఇధం శరీరం" అంటె ఈ శరీరం పరులకు ఉపకారం చేయు నిమిత్తమై నిర్మించబడినది. కనుక, సంఘజీవనం సార్థక జీవనం.

**"సంఘసేవే సర్వేశ్వరుని సేవా"** ధన్యవాదములు !!

# జరిగిన కార్యక్రమములు

సంఘ సభ్యులకు నమస్కారములు !!

తేది 16.07.2012 నుండి 31.07.2014 వరకు జరిగిన సంఘ కార్యకలాపాలు నివేదిక తేది 15.08.2014 శుక్రవారము నాటి సర్వసభ్య సమవేశములో ప్రవేశపెట్టనైనది. ఇప్పుడు 01.08.2014 నుండి 31.03.2014 వరకు జరిగిన మరియు జరుగబోవు కార్యక్రమముల వివరములు తమకి నివేదించు చున్నాము.

## తేది 10.08.2014, ఆదివారము ఉ॥ 9.00 గం॥ లకు ఘనంగ జరుపుకున్న గాయత్రి ధారణ వేడుకలు



పద్మశాలి యువక సంఘం, ఆధ్వర్యమున తేది 10.08.2014 ఆదివారం రోజున ఉదయం 9.00 గంటలకు మంగళవాయిద్యములతో సంఘ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ గాడిపెల్లి గణేశ్ గారి శుభహస్తములతో పద్మశాలి జ్ఞాతి ధ్వజారోహణము జరుపబడినది. తర్వాత మార్కండేయ మహాముని పూజ, యజ్ఞము జరిగినది. ఈ పూజలో సంఘ కార్యదర్శి కస్తూరి సుధాకర్ మరియు శ్రీమతి సుజాత దంపతులచే పూజ నిర్వహించనైనది. ఆ తర్వాత యజ్ఞోపవీత ధారణకు వచ్చిన సభ్యులకు జంధ్యాలు మరియు మొట్ట మొదటిసారిగా సంఘ జేష్ఠ నాగరికులకు పంచెల వితరణ చేయటము జరిగినది. సూమారు 210 మంది సభ్యులు ఈ కార్యక్రమమునకు హాజరైనారు.





## తేది 10.08.2014, ఆదివారము సా॥ 6.00 గం॥ లకు విద్యార్థిని మరియు విద్యార్థుల సన్మానం

పద్మశాలి యువక సంఘం, ఆధ్వర్యమున తేది 10.08.2014 ఆదివారం రోజున సాయంత్రము 6 గంటలకు సంఘ భవనములో విద్యార్థిని మరియు విద్యార్థుల సన్మానము జరిగినది. ఇందులో SSC / HSC, Degree, Post Graduation మరియు Diploma లో 2013–2014 (Acadamic Year) సంవత్సరములో ఉత్తీర్ణులైన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు మరియు స్కాలర్‌షిప్‌లు (Scholarship) ఇచ్చి సన్మానము చేయబడినది. దీనికి ముఖ్య అతిథిగా శ్రీ అలమూరి వేంకటేశ్వర గుప్తా B.E., M.M.S., Chairman - Alamuri Ratnamala Institute of Technology, Shahapur, శ్రీ వి. ఎస్. ప్రసాద్ Principal - Vevekanand Education Societies Tulsi Technical Institute, Chembur, శ్రీ బి. ప్రభాకర్, Asst.General Manager, Indian Overseas Bank, Regional Office, Cuffe Parade, మరియు










శ్రీ రుద్ర శ్రీనివాస్ C.A.L.L.B.,I.C.W.A, Manager - Canara Bank (Bandra - Kurla Complex) హజరైనారు. ఈ కార్యక్రమములో విద్యార్థులకు వారి భవిష్యత్ గురించి మార్గ దర్శనము చేయనయినది. ఈ కార్యక్రమంలో సూమారు150 విద్యార్థులకు బహుమతులు మరియు 20 బీధ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు యివ్వబడినవి. ఇందులో SSC – 65, HSC – 54 మరియు Degree, Diploma – 46 మంది విద్యార్థులకు సన్మానము జరిగినది.

ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో సభ్యులు హాజరై విజయవంతం చేసినారు. సంఘాధ్యక్షులు శ్రీ కోడి చంద్రమౌళి గారు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్ గారు అత్యధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమము విజయ వంతము చేసినందుకు సంఘ సభ్యులకు, వచ్చిన విద్యార్థి విద్యార్థునులకు మరియు జ్ఞాతి బాంధవులందరికి దన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమము జాతియ గీతంతో ముగించడం జరిగినది.

## తేది 15.08.2014, శుక్రవారము ఉ॥ 9.00 గం॥ 67వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




తేది 15.08.2014 శుక్రవారము రోజున 67వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున, రాష్ట్రీయ ధ్వజారోహణము సంఘ ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్ గారి శుభహస్తములచే జరిగినది. ఈ కార్యక్రమమునకు సంఘ సభ్యులు, జ్ఞాతి భాంధవులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు పద్మశాలి యువక సంఘ ఫ్రి ప్రైమరి స్కూలు బాల బాలికలు పాల్గొని ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినారు.





## తేది 16.08.2014, శనివారము సా॥ 5.30 గం॥ లకు పిరమిడ్ స్పిరిచ్యుల్ ట్రస్ట్ ద్వార "ఉచిత ద్యాన - జ్ఞాన శిబిరము




పద్మశాలి యువక సంఘం (రిజి.) ఆధ్వర్యంలో మరియు పిరమిడ్ స్పిరిచ్యుల్ ట్రస్ట్ ద్వారా తేది 16.08.2014 శనివారము సాయంత్రము 5.30 గంటల నుండి "ఉచిత ధ్యాన - జ్ఞాన శిభిరము" నిర్వహించ బడినది. ఇట్టి శిభిరమునకు ముఖ్య అథితిగా స్వంస్థ స్థాపనకర్త గురువైన శ్రీశ్రీశ్రీ బ్రహ్మర్షి సుభాష్ పత్రిజీ గారు హజరైనారు. వారి అధ్యర్యములో మన జీవితము గురించి ఏల ఉండాలి, ఏమి చెయ్యాలి, ధ్యాన సాదనతో ప్రతి మనిషి మానసిక ప్రశాంతత పొందవచ్చును. మరియు ద్యానంతో మానసిక రోగముల నుండి విముక్తి పొందగలరని మార్గ దర్శనము చేసినారు.

ఇట్టి కార్యక్రమమునకు సుమారు 200 మంది హాజరైనారు. ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్ మాట్లడుతు శ్రీ బ్రహ్మర్షి సుభాష్ పత్రిజీ వారియొక్క అముల్యమైన సలహాలను పాటించాలని కోరినారు. అలాగే ఈ కార్యక్రమమునకు పిరమిడ్ కోర్డినేటర్స్, స్వామిజీ శిష్యులు మరియు ఉపస్థితి ఉన్నవారందరికి ధన్యవాదములు తెలిపినారు.






## తేది 24, 27.09.2014, మరియు 02.10.2014, రోజు జరిగిన బతుకమ్మ పండుగలు, దండీయా దృశ్యం





తేది 24.09.2014 బుధవారము మరియు తేది 02.10.2014 రోజున మన జ్ఞాతి అమ్మాయిలు మరియు స్త్రీలకు మన తెలంగాణ సంస్కృతి ఔన్నత్యాన్ని నిలబెట్టాలని బతుకమ్మ పండుగ వేడుకలు ఎంతో ఘనంగా స్త్రీలు మరియు అమ్మాయిలు "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అని ఎంతో వైభవంగా అడి, పాడి హాజరయిన వారందరిని ఆనందింప జేసిరి.





గుజరాత్‌లో ప్రఖ్యాతి గాంచిన దాండియా / గర్భా నృత్యం తేది 27.09.2014 శనివారము రోజున, బ్రహ్మాండముగా ప్రదర్శింప బడినది. ఇందులో జ్ఞాతి సౌభాగ్యవతులు, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయము చేసినారు.

## తేది 28.09.2014, ఆదివారము రంగోళి కార్యక్రమ దృశ్యం





తేది 28.09.2014 ఆదివారము రోజున, పువ్వులతో రంగోళి (ముగ్గులు) మరియు హస్తకళ కార్యక్రమము నిర్వహించ బడినది. ఇందులో జ్ఞాతి అమ్మాయిలు, సౌభాగ్యవతులు, అధిక సంఖ్యలో పాల్గొని రంగు రంగుల పువ్వులతో ఎంతో చక్కనైన ముగ్గులు వేసి వచ్చిన వారిని అకట్టుకున్నారు.

బతుకమ్మ, దాండియ, హస్తకళ మరియు రంగోళి (ముగ్గుల) పోటీలకు హాజరైన మహిళలకు విద్యార్థినిలకు తేది 02.10.2014 సద్దుల బతుకమ్మ కార్యక్రమము రోజున బహుమతులు ఇవ్వడము జరిగినది.

## తేది 03.10.2014, బుధవారము దసరా స్నేహ సమ్మేళనము మరియు శమీ వృక్ష పూజ దృశ్యం




తేది 03.10.2014 బుధవారము రోజున దసరా స్నేహ సమ్మేళణ మరియు శమీ వృక్ష పూజ జరిగినది. ఈ కార్యక్రమములో సంఘ సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయ దశమి స్నేహ సమ్మేళనము దిగ్విజయముగా జరుపబడినది.

## తేది 25.11.2014, మంగళవారము ఉచిత నేత్ర పరీక్ష శిభిరము

తేది 25.11.2014 మంగళవారము రోజున మన సంఘ హాలులో ఉచిత నేత్ర పరీక్ష శిభిరము మదుమేహ (డయబెటిస్) ఉన్నవారికి ఉచితముగ అనుభవఘ్నులైన డాక్టర్లతో నేత్ర పరీక్ష చేయడము జరిగినది. ఇందులో చాల మంది పాల్గొని ఇట్టి అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ శిభిరముకు మంచి స్పందన లభించినది.

## తేది 03.01.2015 మరియు 04.01.2015 రోజున మహిళా మండలి ఆటల పోటీలు

తేది 03.01.2015 మరియు 04.01.2015 రోజున మహిళా మండళి ఆధ్వర్యములో మహిళలకు, బాల బాలికలకు ఆటల పోటీలు, రాంగోళి పోటీలు నిర్వహించ బడినది. వీటిలో గెలుపొందిన వారికి మహిళల పసుపు కుంకుమ కార్యక్రమము రోజున బహుమతులు ఇవ్వడము జరిగినది.

ఆదర్శపరుడు ఒక వేయి తప్పులు చేస్తే
ఆదర్శరహితుడు ఏభైవేల తప్పులు చేస్తాడనటం
నిస్సంశయం, కాబట్టి ఆదర్శాన్ని కలిగి ఉండడం మంచిది
- స్వామి వివేకానంద

కాలం ఉన్నప్పుడే అందరు కలసి ఉండాలి
కాలం దాటిపోయాక ఎంత కలవరించినా
ఎవరు తిరిగిరారు ఎంత కోరుకున్న కలసి ఉండలేరు
- స్వామి వివేకానంద

## తేది 15.01.2015, గురువారము సా॥ 5.00 గం॥ మహిళ మండలి పసుపు కుంకుమ కార్యక్రమము






తేది 15.01.2015 గురువారము రోజున మకర సంక్రాంతి శుభ సందర్భమున మహిళా మండలి ఆధ్వర్యములో పసుపు కుంకుమ కార్యక్రమము జరుపబడినది. ఇందులో మన సంఘ సభ్యులు పిల్లలు బ్రహ్మాండముగ వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రదర్శించి కార్యక్రమమనకు విచ్చేసిన వారందరిని మంత్ర ముగ్దులను చేసినారు. ఇట్టి కార్యక్రమమునకు మఖ్య అథితులుగా శ్రీమతి కె.లక్ష్మిలలిత, ప్రధానోపాధ్యాయురాలు, ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటి హై స్కూల్, వడాలా వారు మరియు గౌరవ అతిథిగా శ్రీమతి సునంద మిట్టపెల్లి, ఉప ప్రధానోపాధ్యాయురాలు, గౌరిదత్త మిత్తల్ విద్యాలయ్ వారు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.








## తేది 23.01.2015, శుక్రవారము శ్రీ మార్కండేయ మహాముని జయంతి ఉత్సావాలు






తేది 23.01.2015 శుక్రవారము రోజున సంఘ ఆధ్వర్యములో మన జ్ఞాతి మూల పురుషులగు శ్రీ మార్కండేయ మహాముని జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగినది. ఈ జయంతి కొరకు చేనేత మొగ్గం పై వస్త్రాలు నేయడం జరిగినది. ఈ మొగ్గమును మరియు శ్రీ మార్కేండేయ మహాముని ప్రతిమ, పల్లకిని, భాజా భజంత్రిలతో వివిధ నృత్యాలు చేస్తు భారీగా ఊరేగింపు నిర్వహించబడినది. మహిళలు జ్ఞాతి భాంధవులు ఒకే రంగు దుస్తులతో ఊరేగింపులో పాల్గొని మన పద్మశాలి ఐక్యతను చాటినారు. ఉరేగింపులో మగ్గముపై నేసిన కండువాలను సాయంత్రం భక్తులందరి సమక్షములో వేళం వేయబడినది. భక్తులు వేళములో పాల్గొని కండువాలను ఖరీదు చేసినారు. రాత్రి భక్తులందరు అన్నసంతార్పణములో పాల్గొని శ్రీ మార్కండేయ మహాముని ఆశీర్వాదములు పొందిరి.





శ్రీ మార్కేండేయ మహాముని విగ్రహము, పల్లకిని, మరియు మొగ్గమును భాజా భజంత్రిలతో ఊరేగింపు యొక్క దృశ్యం







భాజా భజంత్రిలతో వివిద నృత్యాలు చేస్తు భారీగా ఊరేగింపు చున్న దృశ్యం

## తేది 26.01.2015, సోమవారము గణతంత్ర్య దినోత్సవ వేడుకలు





తేది 26.01.2015 సోమవారము రోజున గణతంత్ర్య దినోత్సవము రాష్ట్రీయ ధ్వజారోహణము సంఘ ట్రస్టీ చైర్మన్ శ్రీ గాడిపల్లి గణేష్ గారి శుభహస్తములచే జరిగినది. ఈ కార్యక్రమమునకు సంఘ సభ్యులు జ్ఞాతి బాంధవులు విద్యార్థిని, విద్యార్థులు మరియు పద్మశాలి యువక సంఘం ప్రి ప్రైమరి స్కూల్ బాల బాలికలు పాల్గొన్నారు.

## తేది 15.02.2015, ఆదివారము, ఉచిత యోగాభ్యాస క్లాసులు

తేది 15.02.2015 రోజు నుండి శ్రీ అంబికా యోగ కుటిర్ (థానా) వారి ద్వారా ఉచిత యోగాభ్యాస క్లాసులు ప్రారంభించనైనది. ఈ యోగ శిభిరము ప్రతి ఆదివారము ఉదయం 7.30 గంటల నుండి 9.30 గంటల వరకు మన సంఘ భవనములో 12 వారములు జరుగును. ఇప్పటి వరకు 4 శిభిరములు విజయవంతముగ ముగిసినవి. ఇందులో అధిక సంఖ్యలో మహిళలు, పురుషులు మరియు బాలబాలికలు పాల్గొన్నారు. ఇట్టి యోగ కార్యక్రమమునకు మంచి స్పందన లభించినది.

# తేది 07.02.2015, పద్మశాలి ప్రి-ప్రైమరి స్కూలు వార్షికోత్సవ వేడుకలు






తేది 07.02.2015, శనివారము రోజున పద్మశాలి యువక సంఘం ప్రి-ప్రైమరి స్కూలు వార్షికోత్సవము పరేల్‌లో ఉన్న దామోధర్ హాల్‌లో బ్రహ్మాండముగ జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా శ్రీ శ్రీనివాస్ విజయ చారి, సీనియర్ అకౌంట్స్ ఆఫీస్, ముంబయి రైల్వే వికాస్ కోర్పోరేషన్, చర్చిగేటు, గౌరవ అతిథిగా శ్రీ సి. శరత్‌బాబు, ఎ.డి.ఎఫ్. ఎమ్. (పి.సి), ముంబయి డివిసన్, వేస్టర్న్ రైల్వే వారు హజరైనారు. ఈ కార్యక్రములో మన సంఘ స్కూలు చిన్నారులు మరియు వారి తల్లులు నృత్యములు మరియు నాటకములు ప్రదర్శించి అందరిని సంతోషపరిచిరి. ఇట్టి కార్యక్రమమునకు మన సంఘ సభ్యులు మరియు చిన్నారి పిల్లల తల్లిదండ్రులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

స్కూలు చిన్నారులు నృత్యములు







వివిధ పోటిలలో గెలిచిన స్కూలు చిన్నారులకు ముఖ్య అతిథులు మరియు సంఘ పెద్దలు












## తేది 21.03.2015, శనివారము, మన్మధనామ సంవత్సర ఉగాది వేడుకలు





తేది 21.03.2015, శనివారము రోజున మన్మధనామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ఉగాది మరియు నూతన సంవత్సర కార్యక్రమమునకు జ్ఞాతి సభ్యులు, ధర్మకర్తలు, కార్యవర్గ సభ్యులు విచ్చేసి ఉగాది పచ్చడి తీర్థ ప్రసాదములు స్వీకరించి ఈ కార్యక్రమమును దిగ్విజయం చేసిరి.

## మన సంఘంలో జరుగుచున్న కార్యక్రమాలు

- వేసవి సెలవులలో విద్యార్థులకు ఉచిత యోగ శిభిరము తేది 13.04.2015 నుండి 28.04.2015 వరకు ఉదయము 8.30 గంటల నుండి 10.30 గంటల వరకు జరుప బడును.
- వేసవి సెలవులలో నృత్య శిభిరము తేది 05.04.2015 నుండి ప్రారంభించ బడును.
- సంఘం ఆధ్వర్యములో కుటుంభ విహార యాత్ర నిర్వహించ బడును.
- సంఘం ఆధ్వర్యములో  జేష్ట నాగరికులకు తీర్థయాత్ర నిర్వహించబడును.
- సంఘం ద్వార ఉపాద్యాయ దినోత్సవము జరుప బడును.

# తల్లిదండ్రులను
## మరవ వద్దు





అందరినీ మరచిన నీ తల్లిదండ్రులను మరవ వద్దు.
వాళ్ళనుమించిన నీ మంచి కోరే వారెవరూ ఉండరని తెలుసుకో.
నువ్వు పుట్టాలని రాళ్ళకు పూజలు చేశారు వారు.
రాయివై వారి హృదయాలను పగలకొట్టవద్దు
కొసరి కొసరి గోరుముద్దలతో నిన్ను పెంచారు వారు
నీకు అమృతమిచ్చినవారి పైననే నువ్వు విషాన్ని విర చిమ్మవద్దు
ముద్దు మురిపాలతో నీ కోర్కెలు తీర్చారు వారు
ఆ ప్రేమ మూర్తుల కోరికలు నీవు నెరవేర్చాలని మరువవద్దు
నువ్వెన్ని కోట్లు సంపాదించినా అవి తల్లిదండ్రులకు సమానం కావు
నీవు తడిపిన పక్కలో వారు పడుకొని
నిన్ను మాత్రం పొడిపొత్తుల్లో పడుకోబెట్టారు
అమృతాన్ని కురిపించే అమ్మ కళ్ళల్లో అశ్రువులు నింపకు
నీవు నడిచే దారిన పూలు పరిచారు వారు
ఆ మార్గదర్శకులకు నీవు ముల్లువై వారిని బాధించకూడదు
డబ్బుపోతే మళ్ళీ సంపాదించవచ్చు
"తల్లిదండ్రులను మాత్రం మళ్ళీసంపాదించలేవు
వారి పాదాల గొప్పదనం జీవితాంతం మరువవద్దు
స్వర్గాన్ని పొందాలన్న ఆకాంక్ష ఉంటే... తల్లిదండ్రుల్ని సేవించండి
తల్లిదండ్రులు దేవుడు ఇచ్చిన గొప్పవరం. సాటిలేని వరప్రసాదం
తల్లిదండ్రులను వేధించేవాడు...
తప్పు గ్రహించేలోగా నాశనమైపోతాడు
తల్లిదండ్రులను సేవించడం అన్నది
ప్రాణత్యాగం కన్నా మిన్న అని మరువకండి.

ముశం నారాయణ.

# సూర్యుడు..... మనిషి



కన్యాకుమారిలో సూర్యోదయం చూచినప్పుడు ఆ అందం, ఆ కిరణ సౌందర్యం మన మనస్సుకు చెప్పలేనంత ఆనందం కల్గును. అదే సూర్యుని కిరాణలు మధ్యహ్నంలో మనకు తాళలేనంత వేడిమి (బాధ) కల్గించును కాని ఆ వేడి ప్రకృతికి ఎంతో అవసరము. ప్రతి ప్రాణీకి జీవనాధారము. సూర్యాస్త సమయములో అతని ప్రకాశము చల్లదనము మరియు ప్రశాంత వాతావరణము మన మనస్సుకు ఎంతో అహ్లాదకరము కలిగించును. సూర్యుడు తన మూడు దశలు అనగా ఉదయం, మద్యాహ్నము మరియు సాయంత్రము ద్వార మనిషి యొక్క జీవితములో కూడ బాల్యము, యవ్వనము, వృద్దాప్యము అను మూడు ధశలు యుండునని మనము భావించ వలెను మరియు ప్రతి వ్యక్తి సూర్యునిలాగా జీవించ వలెను.

సూర్యుడు ఉదయించెటప్పటి సమయము మన మనస్సుకు కలిగె ఆనందము విధముంగా పుట్టిన పసిపాపను చూచినప్పుడుఆ తల్లిదండ్రులకు ఆనందం కలుగును. క్రమేన ఆ పాప యవ్వన దశకు వచ్చిన తరువాత మిట్ట మధ్యహ్నము సూర్యుని విదముగా శ్రద్దతో శ్రమించి, కష్టపడి తన కుటుంబమునకు, ఇరుగు పొరుగుకు, సమాజమునకు, దేశమునకు పరోపకార బుద్ధితో సేవ చేసిన మంచి పేరు ప్రతిష్టలు కలుగును. అతని జీవితము ముగించెటప్పుడు ప్రజలలో కూడ వారి పేరు సూర్యాస్త సమయములో సూర్యుడు యెంత ప్రశాంతంగా ఎంత అందముగా కనిపించునో ఆ విధముగా వారు గౌరవించ బడుదురు.

ప్రకృతి ప్రపంచానికి వినియోగ పడేలాగా తన ధర్మాన్ని ఆచరించు చున్నది. కాని ప్రతి ఫలాన్ని ఆశించడం లేదు. అదే విధముగా మనిషికూడ ఏలాంటి స్వార్థ బుద్ధి లేకుండా ఇతరులకు అపకారం చేయకుండా, తనకు చేతనయినంత వరకు ఎదుటి వారికి సహాయం చేస్తు తన జీవితమును గడపడం మనిషి ధర్మము.









## నెంబర్ ప్లీజ్

భర్తకోసం ఆఫీస్‌కు ఫోన్ చేసి ధనలక్ష్మి.
"కొంచెం మా ఆయన్ను పిలుస్తారా?"
అడిగింది ఆపరేటర్ను
"నెంబర్ ప్లీజ్" అడిగింది ఆపరేటర్
"నెంబరేంటి నీ బొంద. నాకేమైనా పదిమంది మొగుళ్లనుకున్నావా?" కయ్‌మంది ధనలక్ష్మి.

## ప్రాబ్లమ్స్

ఆత్మహత్య చేసుకోవడానికి ఓలోయవద్దకు వెళ్లాడు వీరేశం, దూకబోతున్నంతలో ఓ అదృశ్యదేవత చొక్కాపట్టుకు ఆపి.....
"ఎందుకు నాయనా చావాలనుకుంటున్నావ్... నీ ప్రాబ్లమేంటో నాతో చెప్పు నేను తీరుస్తాను" అంది
"నా ప్రాబ్లమ్ ఒకరితో చెప్పుకుంటే తీరేది కాదుస్వామీ... నన్ను చావనీయండి" అంటూ దూకబోయాడు వీరేశం.
"అరే కాస్త ఆలోచించు... ప్రాబ్లమ్స్ ఎవరికి లేవు... బిల్‌గేట్స్‌కులేవా... ఒబామాకు లేవా...... అంబానీలకు లేవా....."

## ఒకేపాట

తండ్రి – "డాక్టర్ గారు... డాక్టర్ గారు ఏమైందో ఏమో కాని, నిన్నట్నించి మా వాడు ఒకేపాటను మాటిమాటికీ పాడేస్తున్నాడు. ఆ పాట వినలేక చస్తున్నా..."
ఆస్పత్రిలో కుర్రాడి ఛాతీ, ఉదరం పరిశీలించాడు డాక్టర్.
డాక్టర్ – "మీ వాడు సెల్‌ఫోన్ మింగాడయ్యా. దానికి ఫోన్లు వచ్చినప్పుడల్లా కడుపులో రింగ్‌టోన్ మోగుతోంది. కొన్నాళ్లు ఫోన్లు రాకుండా చూడండి.



## కిళ్లీ

ఒక రైల్లోని అన్ రిజర్వ్యుడ్ కంపార్ట్‌మెంట్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది.
"కిళ్లీ ఉమ్మడానికి కూడా కదిలే వీల్లేకుండా ఉంది"
మొహం వెనక్కి తిప్పి తన వెనక నిల్చున్న ప్రయాణికుడితో అన్నాడు గోవిందు.
"మీ ముందున్న వాడి వెనక జేబులో ఊమ్మేయండి మెల్లగా సలహా ఇచ్చాడు ఆయన.
"ఆయనకి తెలిస్తే...!." కిళ్లీ తుంపర్లు కింద పడకుండా అన్నాడు గోవిందు.
"తెలీదు – నేను ఊసింది మీకు తెలిసిందా ?" అడిగాడు ప్రయాణికుడు.

ఓ అమాయకుడ్ని ప్రేమించింది రాజేశ్వరి
'రేపు 'ప్రేమికులరోజు'... నాకు రేపు సాయంత్రం నువ్వు రింగ్ ఇస్తావా?' అడిగిందిగోముగా... అమాయక చక్రవర్తిని.
'తప్పకుండా... దేన్నుంచి రింగ్ ఇవ్వమంటావు... సెల్‌ఫోన్ నుంచా... లాండ్‌లైన్ నుంచా....' అడిగాడు అమాయకంగా



* * *

**భర్త** – రేపు ఆదివారం కదా ఫుల్‌గా ఎంజాయ్ చేద్దామనుకుంటున్నాను. అందుకే మూడు సినిమా టిక్కెట్లు తీసుకొచ్చా.
**భార్య** – మూడు టిక్కెట్లు దేనికీ ?
**భర్త** – ఒకటి నీకు, రెండు మీ అమ్మానాన్నలకు.

* * *

భర్త మరణశయ్య మీదున్నాడు. భార్యను దగ్గరకు పిలిచి 'నేను చనిపోయాక మన పక్కింటి వెంకట్‌ని పెళ్లి చేసుకో సుజాతా' అన్నాడు.
'వెంకట్‌నా... అతను నీకు బద్ధశత్రువు కదా అతన్నెందుకు నేను పెళ్లిచేసుకోవడమేంటి?' అడిగింది భార్య ఆశ్చర్యంగా.
'వాడికదే కావాలి... ఇన్నాళ్లూ నేను అనుభవించిన నరకం వాడుకూడా అనుభవించి చావాలి' అన్నాడు భర్త పళ్లునూరుతూ...



* * *

నిన్న నాకు రేడియో అమ్ముతూ 'ఇది మేడిన్ జపాన్' అని చెప్పావుకదా... ఇంత మోసం చేస్తావనుకోలేదు.
'మోసమా.... ఏం మోసం చేశాను'
'ఇంటికెళ్లాక రేడియో ఆన్ చేస్తే 'దిసిజ్ ఆలిండియా రేడియో' అని స్పష్టంగా ఓ అమ్మాయి చెప్తోంది.

* * *

**టూరిస్ట్** – ఈ కలేబరం ఎవరిది ?
**వెంగళప్ప** – టిప్పు సుల్తాన్‌ది.
**టూరిస్ట్** – ఈ పక్కనున్న చిన్న కలేబరం ఎవరిది.
**వెంగళప్ప** – టిప్పుసుల్తాన్‌దే తను చిన్నగా ఉన్నప్పటిది.



పెద్దలు చెప్పిన నీతికథ



# బ్రహ్మరాక్షసుని విముక్తి



ఆది దండకారణ్యము. మహా దట్టమైన అడవీప్రాంతము. కన్ను పొడుచుకున్నా కానరానంత దట్టంగా వృక్షాలు తీగలు వ్యాపించి ఉన్నాయి. ఆ భీకరారణ్యంలో ఓ మఱ్ఱిచెట్టు. దాన్ని ఆశ్రయించి ఎన్నో భూత ప్రేత పిశాచాలు. అక్కడ ఓ బ్రహ్మరాక్షసుడు తన నివాసాన్ని ఏర్పరచుకొన్నాడు, అడవిలో ఎన్నో ఔషధాలు విరాజిల్లడం మూలానేమో వాటి గాలి సోకి సోకి ఆ బ్రహ్మరాక్షసుడికి కాలక్రమేణా తాను ఆ వికృతాకారము నుండి విముక్తి పొందాలనే సద్భావం కలిగింది. ఎవరైనా తనకు సన్మార్గం చూపేవాళ్ళుంటారేమోనని అన్వేషిస్తుంటే శాపగ్రస్తురాలైన ఓ పులి దైవవశాత్తు అటుగావచ్చింది. ఆ శార్దూలరాజు కళ్ళలోని నైర్మల్యాన్ని గమనించి ఆ బ్రహ్మరాక్షసుడిలా అన్నాడు "ఓ వ్యాఘ్రేశ్వరా ! నాయందు దయవుంచి నాకీ జన్మ నుండి విముక్తి కలిగే మార్గం చెప్పగలవా"?

"పూర్వ జన్మల దుష్కర్మలే ఈ వికృత జన్మలకు హేతువు. నీవు పూర్వ జన్మలో సద్బ్రాహ్మణునిగా పుట్టియు నీకు వచ్చిన విద్యను ఎవ్వరికి అందించకుండా సమాజశ్రేయస్సుకు వినియోగించకుండా నీవద్దనే ఉంచుకున్నావు. ఆ దోషకారణముగా నీవిప్పుడు బ్రహ్మరాక్షసుడవైనావు. ఏదైనా సత్కర్మ చేస్తే నీకు విముక్తి కలుగుతుంది" అని ఆ పులి హితవు చెప్పింది. ఆ సత్యభాషణములు విని ఆ బ్రహ్మరాక్షసుడిలా అన్నాడు "జంతువై ఇంత జ్ఞానం ఎలా సంపాదించావు"? "నేను సద్గురువును అధిక్షేపించడం వలన ఈ దేహం పొందాను. ఏదైనా సత్కార్యం చేదామని ఎంతో ప్రయత్నించాను, కాని ఈ రూపాన్ని చూసే ఎవరూ నాదగ్గరకైనా రావటంలేదు. ఇప్పుడు నీవేదైనా సత్కర్మ చేస్తే ఆ పుణ్యంతో నీవు నీచేత సత్కర్మ చేయించినందుకు నేను ఇద్దరం బైటపడతాం" అని పులి అన్నది.

సత్కర్మ చేయాలనే ధృడ సంకల్పంతో ఉన్న ఆ బ్రహ్మరాక్షసునకు ఓ ఆగంతకుడు కనిపించాడు. తనని ఆ రూపంలో చూస్తే భయపడతాడని ఓ సాధువు వేషంలో ఆ బాటసారి వద్దకు పోయి యోగ క్షేమాలు విచారించాడు. ఆ పాంథుడిలా తన విచారాన్ని వ్యక్త పరచాడు "ఒక 100 వరహాలు కావాలి. ఎలా సంపాదిద్దామా అని ఆలోచిస్తున్నాను". ఆ రత్నాలతో ఏమి చేస్తావని ఆత్రుతగా అడిగాడు బ్రహ్మరాక్షసుడు. "రాజకుమారిని పెళ్ళాడాలి" అన్నాడు ఆగంతకుడు. పెళ్ళికి రత్నాలెందుకని ప్రశ్నించగా "ఆ ఎక్కడో హిమాలయ పర్వతాల దగ్గర ఏవో రత్నాలున్నాయిట. అవి తెస్తేగాని పెళ్ళిచేయరట. ఈ దండకారణ్యంలో ఎందరో యోగులు బ్రహ్మరాక్షసులు ఉంటారని విని వాళ్ళ ద్వారా ఆ రత్నాలు సంపాదిద్దాం అని ఇక్కడ కొచ్చాను" అన్నాడు బాటసారి.

"ఏ రాజకుమారి? అవంతీ రాజకుమారి ఆ"? అని ప్రశ్నించిన బ్రహ్మరాక్షసునితో "అవును. నీకెలా తెలుసు" అని అన్నాడు బాటసారి. "అది వీరశుల్కం. వరుని ధైర్యసాహసాలు వీరత్వం పరీక్షించడానికా నియమం. పైగా వారడిగినది 50 రత్నాలేకదా"? అన్నాడు బ్రహ్మరాక్షసుడు. "వాళ్ళకంతా ఇచ్చేస్తే మరి నా భార్యాపిల్లలకో" అన్నాడు బాటసారి.

ఓరి దుర్మార్గుడా! రాజ్యాన్ని రాజకుమారిని మోసగిద్దాం అనుకున్నావా ! నీలాంటి దేశద్రోహికి సహాయపడి నేనింకా పాపం మూట కట్టుకోలేను అని అనుకొని అమాంతంగా ఆ బాటసారిని మ్రింగివేశాడు బ్రహ్మరాక్షసుడు. తత్క్షణమే పులిగాశాపం పొందిన శిష్యుడు నరరూపంలో ప్రత్యక్షమై "మిత్రమా! దుష్టుడైన దేశద్రోహిని సంహరించి రాజ్యాన్ని కాపాడిన నిన్ను నన్ను ఆ ధర్మదేవుడు కరుణించినాడు. రా" అంటున్న నూతన మిత్రునితో దివ్యలోకాలు చేరుకున్నాడు బ్రహ్మరాక్షసుడు.

<u>**పిల్లలూ ! ఈ కథలోని నీతులను మరొక్కమారు చూద్దాం**</u>

1. దుష్కర్మలెన్నడునూ చేయరాదు. నేర్పిన విద్య యొక్క సారమును ఎవ్వరికీ పంచకుండా బ్రహ్మరాక్షసుడు సద్గురు దూషణ వలన శిష్యునికి దుఖములు తప్పలేదు.
2. పరోపకారం యొక్క విలువ ఈ కథ మనకు తెలిపింది. కేవలం పరోపకారం ఒక్కటి తమని కాపాడగలదని తెలిసి బ్రహ్మరాక్షసుడు పులి ధృఢ సంకల్పంతో సత్కార్యం చేయదలచినారు.
3. దేశద్రోహం చాలా పాపకార్యం. అట్టి దేశద్రోహిని సంహరించి బ్రహ్మరాక్షసుడు ఊరికి ఉపకారం చేశాడు.





# రక్త హీనతకు విరుగుడు బెల్లం

రక్తహీనతకు విరుగుడు బెల్లం, వంటలలోనే కాక, విడిగా కూడా బెల్లంను తినడం ఎంతో మంచిది. బెల్లంలో ఆరోగ్య పోషకాలు, ఖనిజాలు ఎన్నో ఉన్నాయి పోటాషియం, కాల్షియం, ఐరన్ ఎక్కువగా ఉన్న బెల్లం మన దేశంలోనే కాక, అనేక ఆసియా దేశాలలో కూడా ప్రాచర్యంలో ఉంది. మరి ఇన్ని సుగుణాలున్న బెల్లం విశిష్టతను తెలుసుకుందామా.

దసరా, దీపావళి, సంక్రాంతి, రంజాన్ ఇలా ప్రతి పండుగ సమయంలో పిండి వంటకాల తయారీలో బెల్లంను ఎక్కువగా వినియోగిస్తాం. ముఖ్యంగా అరిసెలు, పొంగలి, బొబ్బట్లు ఇలా నోరూరించే పదార్థాలన్ని బెల్లంతోనే తయారు చేస్తారు. చిన్న బెల్లం ముక్క, కొన్ని వేయించిన వేరుశనగపప్పులు సాయంత్రం పూట తినే పాతతరం వారిని మన గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ ఉంది. నేటి తరం వారు కూడా దీనిని ఆచరించడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. ఇది తక్షణ శక్తినిచ్చి శారీరక నీరసాన్ని తగ్గిస్తుంది. అంతేకాక ఆంతరం తాగే టీలో చెంచా పంచదారకు బదులు చెంచా బెల్లం పౌడర్‌ను వేసుకుని తాగితే రుచితో పాటు ఆరోగ్యం కూడా. బెల్లం ఒక పోషకాల గని, రక్తపోటును తగ్గించడానికి, మూత్రపిండాలలో వచ్చే రాళ్ళ సమస్యను తగ్గించడానికి కావాలసిన పోటాషియం నిల్వలు బెల్లంలో ఎక్కువగా ఉన్నాయి. అంతేకాక ఒత్తిడిని తగ్గించి మనస్థితిని మార్చడానికి, మంచిగా నిద్ర పట్టడానికి బెల్లంలోని పోటాషియం ఎంతో ఉపయోగకరం. పిల్లల ఎదుగుదలకు, ఎముకల బలానికి ఉపయోగపడే కాల్షియం పుష్కలంగా ఉన్న పదార్థం బెల్లం. రక్తహీనతతో బాధపడేవారు చెక్కరకు బదులు బెల్లంను ఉపయోగించడం వలన రక్తవృద్ధికి తోడ్పడుతుందని అనేక అధ్యయనాలు కూడా రుజువు చేశాయి ఎందుకంటే కొత్త రక్తం తయారవడానికి కావలసిన ఐరన్ బెల్లంలో అత్యధికంగా ఉండటమే మీ రోజువారి డైట్‌లో బెల్లం కూడా చేర్చుకొండి.

# పసుపు పాలతో మేలు



ఒక గ్లాసు పాలలో టీ స్పూన్ చక్కెర, చిటికెడు పసుపు కలిపి పది పదిహేను నిమిషాల పాటు మరిగించాలి. కొంత సేపటి తర్వాత పాలు గోరు వెచ్చగా అయ్యాక తాగాలి. పసుపు పాల ఫలితం సంపూర్తిగా పొందాలంటే ప్రతిరోజు తప్పక తాగాల్సిందే.

**దగ్గు, జలుబుకు ఉపశమనం –** నిరంతరాయంగా వేధించే దగ్గు, జలుబు, గొంతు నొప్పులకు పసుపు పాలు చక్కని ఉపశమనాన్ని అందిస్తాయి. పసుపులో యాంటీ సెప్టిక్, యాస్ట్రింజెంట్ గుణాలుంటాయి. ఇవి శ్వాస కోస సమస్యల నుంచి తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తాయి. దగ్గుతో కందిపోయిన గొంతుకు మలామ్‌లా పని చేసే, పాలతో పసుపు కలిపి తీసుకుంటే ఊపిరితిత్తుల్లోని కఫం కరగటంతోపాటు ఊపిరి తీసుకోవటం సులువవుతుంది.

**తలనొప్పులు దూరం –** యాంటీ ఆక్సిడెంటు, అత్యవసరమైన పోషకాలు పుష్కలంగా ఉండే పసుపు యాస్ప్రిన్‌లా తలనొప్పి, ఇతర నొప్పులను తగ్గించేస్తుంది. ముక్కు దిబ్బడతో తలపట్టేస్తే వేడి పాలలో ఒక టీస్పూన్ పసుపు కలుపుకుని తాగి చూడండి. క్షణాల్లో తల నొప్పితోపాటు ముక్కు దిబ్బడ కూడా వదులుతుంది.

**కంటినిండా నిద్ర కోసం –** పాలలో సెరటోనిన్ అనే బ్రెయిన్ కెమికల్, మెలటోనిన్‌లు ఉంటాయి. ఇవి పసుపులో ఉండే వైటల్ న్యూట్రియంట్స్‌తో కలిపి ఒత్తిడిని తొలగించటానికి తోడ్పడతాయి. దీంతో మానసిక స్వాంతన చేకూరి హాయిగా నిద్ర పడుతుంది.

**రుతుక్రమం నొప్పులకు –** రుతుక్రమం గాడి తప్పినప్పుడు స్రావం సమయంలో బాధలు అధికమవుతాయి, ఆ సమయంలో శరీరంలో విడుదలయ్యే హార్మోన్ల ప్రభావం ఫలితంగా పొత్తి కడుపు, ఇతర ఒంటి నొప్పులు బాధిస్తాయి. ఈ నొప్పుల నుంచి ఉపశమనం పొందాలంటే పసుపు పాలు సేవించాలి. రుతుక్రమ నొప్పుల్ని హరించే పసుపును ప్రతి రోజు క్రమం తప్పకుండ పాలలో కలిపి తీసుకోగలిగితే కొంత కాలంలోనే ఈ సమస్య పరిష్కారమవుతుంది.

కవిత

# ది పోయెట

- సంగెవేని రవీంద్ర,
099871 45310

వాడు
మురికివాడల జీవితాలతో
ముడివడి ఉంటాడు..
మనసులోని కల్మషాన్ని
కడుగుతూ ఉంటాడు...

నిజాల దుక్కిదున్నడమే వాడిపని
పెరుగుతున్న పగల్ని పట్టించుకోడు...
ఒంటి నిండా మనిషితనం
పూసుకొని నడుస్తుంటాడు...

కష్టాలు కన్నీళ్ళు వాడికేం కొత్తకాదు
అయినా అసహాయుల కళ్ళలో
మెరుపులా నిలుస్తాడు...
వ్యధార్థ జీవితాలకు ఓదార్పు అవుతాడు
కాలం వేసిన చీకటి బాణాలతో దోస్తానా చేస్తాడు...

తూకం వేస్తే వాడు పిడికెడు మట్టే
నిప్పుల పెట్టె కూడా...
కార్లు లేవు.. జేబులో కరెన్సీల కట్టలేదు
బేజారు జీవితంతో రాజీ పడింది లేదు..
గుప్పెడు గుండె నిండా నిప్పు రవ్వలతో
సావాసం వాడు...

చీకటంటే భయం లేదు...
బెదిరింపుల గొడవా లేదు
వెలుగు తోటను కాపలా కాస్తాడు...
గుడ్డుపై ఈకలు పీకే గుడ్దెద్దులు ఉమ్మితే
అంటని ఆకాశం వాడు...

నిజమే..
అవేదనలు, ఆందోళనలు
వాడితో అంటి నడిచే నేస్తాలే...
అయితేనేం...
వాడ్నెవ్వరూ కాల్చలేరు... వాడ్నెవ్వరూ పూడ్చలేరు..
ప్రతి మనిషిని తట్టి లేపే అక్షరాల సమూహం వాడు...
మెదడు పొరల్లో ఫిరంగులు పేల్చే
నడుస్తున్న కవిత్వం వాడు...

* * *

# ర్యాగోల

- గాలి మురళీధర్,
099678 29399

తరాల ముందు
ఏ తాతల చేతిలోని కళలో..
కులాల కుంపట్లై రగులుతున్నాయి...

బతుకు బండికి బాటగా
నిలిచిన వృత్తులు
నేటితరానికి వెలుగని
కొవ్వొత్తులై మిగులుతున్నాయి...

కులాల వడగళ్లు ఉపాధి జల్లెడ నుండి
జారిపోతున్నా..
దోసిళ్ళలో దోవుకొని గద్దెక్కే పన్నాగంలో
గారడీలు చేస్తున్నరు...

కులమేదైనా ఆకలి పేగులు
అరవక మానవు...
మతమేదైనా మూరెడు జాగాను
మూటగట్టి తేలేదు..
దరిద్రాన్ని దాటేందుకు
పనికిరాని ప్రణాళికలు...

కులాల కుళ్ళు కంపను
పెకిలించేందుకు
ప్రతి మనిషి ర్యాగోలగా మారాలి...
విరిగిన బతుకు బండ్లకు
ఉపకారిగా నిలవాలి...
కులాభిమాన నీడల్లో పెరిగే
కులతత్వాన్ని ఆపాలి...!!

* * *

# పద్మశాలి వస్త్ర ప్రశంస

## శ్రీ భృగుమహర్షి ప్రభావము

సీ॥ ఏ మహాముని యా మహేశునంతటి సర్వదేవాధి దేవుని ధిక్కరించె
నే మహాముని శాపమిడె విధాతకు గొప్ప మందిరంబులు లేక కుందునటుల
నేమహాముని పదంబెత్తె వైకుంఠాన ఫణి రాజ తల్పుని పైన నెగసి
యే మహాముని నిర్జరేంద్రాది దివిజుల గజ గజ వణకింపగల్గె తొల్లి

గీ॥ ఆ మహాముని నాయకుడబ్జ భవుని
సుతుడు భృగునామధేయుడు సుజన హితుడు
తత్కులంబున జన్మించి ధరణి పద్మ
శాలులెల్లరు సత్కీర్తి శాలురైరి

సీ॥ ధన్య తపోధనుల్ దాతృ విధాతలే పుణ్యాశ్రమంబులో బుట్టినారు
గిరిజేశు మెప్పించి వరము గొన్న మృకండు సన్మునీశ్వరుడెందు సంభవించె
బ్రహ్మ కల్పాంతముల్ పరికించినట్టి మార్కండేయుడే తల్లి కన్న కొడుకు
భవన వంధ్యుడు పంచపుటి సంయుమీంద్రుడేయజ్ఞ కుండంబున నవతరించె

గీ॥ వస్త్ర నిర్మాతయని గొప్ప వాసిగన్న
భావనా ముని రాజాధి భక్త జనులు
భృగు కులంబున జన్మించి జగతి వెలసి
రట్టి వారల చరితమ్ము లద్భుతములు

## భృగుమహర్షి కుమారులు ధాత, విధాతలు

ఉ॥ దాత విధాతలత్యధిక ధర్మమనస్కులు సత్తపోధీనుల్
తాతలు లోక పూజితులు తామర చూలికనుంగు పౌత్రులీ
భూతల దేవతల్ పరమ పుణ్యులు, ధన్యులు పండితోత్తముల్
నీతి విశారదుల్ సకల నిర్మల మౌని హితుల్ మహాయతుల్

## మార్కండేయ మహర్షి

సీ॥ ఏ మహాముని సంగ్రహించె చతుర్వేద సారమ్ము గురుకులా శ్రమమునందు
నే మహాముని ప్రాజ్ఞు లేర్పరించిన రీతి షట్ఛాస్త్రముల నేర్చె సక్రమముగ
నే మహాముని పురాణేతిహాసమ్ముల జదివెనప్పుడు బుధుల్ సంతసింప
నేమహాముని పఠియించె నానా విధ కావ్య సంచయము లక్షణముతోడ

గీ॥ ఆ మహాముని బహు తపం బాచరించి
యముని గెల్చి చిరంజీవి యనగ వెలసి
బ్రహ్మకల్పము గనె ముని పతి మృకండు
నందనుండు మార్కండేయుడందురత

**శ్రీ రాప్రోలు లక్ష్మిపతిగారు**
(మధురకవి, కవికోకిల బిరుదాంకుతులు)
(గ్రా॥ మం॥ తా॥ రామన్న పేట,
జిల్లా నల్లగొండ, తెలంగాణ) వారు రచించిన
పద్మశాలి వస్త్ర ప్రశంస నుండి

# నవరత్నాలు

## ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి గారి స్మరణార్థ బిరుదు గ్రహీతలు నవరత్నాలు సంఘ సంస్థాపకులు

1. కీ॥ శే॥ శ్రీ గుర్రపు వీరయ్య నాగయ్య
2. కీ॥ శే॥ శ్రీ మునిగపట్ల నారాయణ
3. కీ॥ శే॥ శ్రీ ఉడుత రామయ్య లక్ష్మణ్
4. కీ॥ శే॥ శ్రీ కోమటి వెంకయ్య రామయ్య
5. కీ॥ శే॥ శ్రీ అంకాల రాజారాం గంగారాం
6. కీ॥ శే॥ శ్రీ చాకిలేటి వీరయ్య నారాయణ
7. కీ॥ శే॥ శ్రీ గోల్ల శివరాం రామచంద్రయ్య
8. కీ॥ శే॥ శ్రీ క్యాతం నాగయ్య రామయ్య
9. కీ॥ శే॥ శ్రీ నల్ల రామయ్య

# సెల్ సామెతల హల్‌చల్!

ఎంత చెట్టుకు అంత గాలి – ఎంత రీఛార్జీకి అంత టాక్ టైం

పిండికొద్దీ రొట్టె – ఫోన్ కొద్దీ ఫీచర్స్

మూడుపువ్వులు ఆరు కాయలు – మూడు సెల్లులు ఆరు సిమ్ములు

ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగరాలనుకుందట – సాధారణ ఫోన్‌కి దిక్కులేనివాడు స్మార్ట్ ఫోన్ కొనాలనుకున్నాడట.

ముందొచ్చిన కొమ్ములకన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి – ఇంట్లో ల్యాండ్‌ఫోన్ కన్నా చేతిలో సెల్‌ఫోన్ పైనే మోజెక్కువ !

అరిపోయే దీపానికి వెలుగెక్కువ – చైనా పీసుకి స్టాండ్‌బై ఎక్కువ

పిట్ట కొంచెం కూత ఘనం – మొబైల్ చిన్నది మెమొరీ గొప్పది

# ఆధ్యాత్మికము

దేవాలయంలో ఉండే మర్రిచెట్టుకి ప్రదక్షిణలు ఎందుకు చేయాలి ?

మర్రిచెట్టుకి ఉదయం సాయం సంధ్యలలో ప్రదక్షణలు చేయటం ద్వారా, ఆయా సమయాల్లో సూర్య కిరణాలు మర్రి చెట్టుపైనుండి మన మీద పడటం ద్వార ఆరోగ్యకరమైన ధాతువులు మన శరీరాన్ని ఆ శ్రయిస్తాయి. తద్వార అనేక రుగ్మతలు దూరమవుతాయి.

“ఓం నమో నారాయణాయ నమ” అని మీ దైవమందిరం ముందు కూర్చుని భక్తిగా, నిష్టగా, శ్రద్ధగా ప్రతిరోజు 108 సార్లు జపించటం వలన గ్రహ, నక్షత్ర అపశకున దోషాలు తొలగిపోయి అన్ని శుభాలవుతాయి. మనసుకు ప్రశాంతత చేకూరుతుంది.

ఓం కారము సృష్టిలో అన్ని శబ్దాలకు, భాషలకు సంగీతానికి మూలము. ప్రతిరోజు ఉదయం ‘ఓం’ కారం జపించటం వలన కంఠం శుచి అవుతుంది. వాక్‌శుద్ధి అవుతుంది మనసులో ఉన్న భయాలు తొలగి పోతాయి.

(అంకం హేమలత, విజయ్ నగర్, అంటాప్ హిల్)

## మంచి మాటలు

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది
మనం ఎలా ఉన్నామో సమూహం చెబుతుంది

ఎవరికీ ఉపకారం చేయక పోయినా పరవాలేదు
అపకారం మాత్రం చేయకు

## మనిషి రాక్షసునిగా చేసేవి ఏవి?

ధర్మ, అర్థాలతో జీవితాన్ని సాగిస్తున్న వ్యక్తి జూదము, మద్యము, మగువ వంటి వ్యసనాల పాలవుతే అతనిలో ధర్మ, సత్య, గుణం నశించి ఎన్ని అబద్ధాలైనా, మరెన్ని నీచ కార్యాలయినా చేయటానికి ఎట్టి స్థితిలోనూ సందేహించడు.

కాన వ్యసనములు ఎంతటి మహాత్ముడినయినా అధర్మ పద్ధతిలోకి తీసుకెళతాయి

## యజ్ఞోపవీతము నందు 9 పోగులేమిటి ?

యజ్ఞోపవీతము తొమ్మిది పోగుల్లో తొమ్మిది దేవతలుంటారు. బ్రహ్మ, అగ్ని, అనంతుడు, చంద్రుడు, పితృదేవతలు, ప్రజాపతి, వాయువు, సూర్యుడు, సర్వదేవతలు నివశిస్తారు



# భారీ గడియారం భలే భలే...!

**ఆదో పె...ద్ద గడియారం.... ఉండేది నేల మీద... పనిచేసేది ఉపగ్రహం వల్ల.... ఎక్కడో కాదు మన దేశంలోనే !!!**

మీరెప్పుడైనా గుజరాత్ రాష్ట్రానికి వెళితే తప్పకండా సూరత్‌లోని నవీన్ చంద్ర మఫత్‌లాల్ గార్డాన్ చూసి రండి. ఎందుకో తెలుసా? అందులో మీకు ఆశ్చర్యం కలిగించే పే..... ద్ద గడియారం ఒకటుంది. దాని ఘనతేంటో తెలుసా? ప్రపంచంలోని గార్డెన్ గడియారాల్లో ఇదే పెద్దది. గార్డెన్ గడియార మంటే మైదానంలో నేలమీదే ఏర్పాటు చేసినదన్నమాట. పైగా ఇది సమయాన్ని కూడా కచ్చితంగా చూపిస్తుంది. ఇంత కంటే పెద్ద గార్డెన్ గడియారాలు మరో రెండు ఉన్నప్పటికీ అవి సమయాన్ని చూపించవు. ఆ లెక్కన దీనిదే రికార్డు మరి ! అందుకే దీని పూర్తి వివరాలు గిన్నిస్ పుస్తకం వాళ్లకు పంపించారు.

గుజరాత్ రాష్ట్రం ఏర్పడి 50 ఏళ్ళయిన సందర్భంగా స్వర్ణోత్సవాల సంబరాలకు గుర్తుగా ఈ గడియారాన్ని రూపొందించారు. ఇంతకీ ఇదెంత పెద్దదో తెలుసా ? దీని వ్యాసం 24 మీటర్లు (80 అడుగులు) ఉంటుంది. దీని మధ్యలో యంత్రాన్ని అమర్చారు. ఇక ఈ గడియారంలోని అంకెలన్నీ ఒత్తయిన గడ్డిని కత్తిరించి భారీగా రూపుదిద్దినవే. విదేశాల నుంచి నాణ్యమైన గడ్డిని దిగుమతి చేసుకుని మరీ తీర్చిదిద్దారు. గడియారం డయల్ ఒక రంగు గడ్డితో ఉంటే. అంకెలు వేరే రంగు గడ్డితో ఉంటాయి. చుట్టూ మరో రంగు గడ్డి ఉంటుంది. సమయాన్ని సూచిస్తూ రెండు భారీ ముళ్లు తిరుగుతూ ఉంటాయి. ఇది అంత రిక్షంలో ఉప గ్రహం నుంచి అందే సంకేతాల ఆధారంగా పనిచేయడం మరో విశేషం. అందుకోసం దీంట్లో జి.పి.ఎస్ (గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం) ఏర్పాటు చేశారు. దీన్ని రూపొందించడానికి దాదాపు 21 లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ఇందులో అమర్చిన యంత్రం బరువు 4000 కిలోలు, మరి వర్షం వస్తే పాడవదా? ఆ భయం అక్కర్లేదు. ఎందుకంటే పైకి కనిపించే దంతా గడ్డితో చేసిన భాగాలే. యంత్రాన్ని మాత్రం భూమి లోపల పాడవని రీతిలో ఏర్పాటు చేశారు. పైగా దీన్ని ఏటవాలుగా ఉండే గుండ్రని దిమ్మపై అమర్చడం వల్ల వర్షం వచ్చినా నీరు కిందకి జారిపోతుంది. దీంట్లో రెండు పెద్ద ముల్లులు తిరుగుతూ సమయాన్ని సూచిస్తూ ఉంటాయి. అన్నట్లు ఈ గడియారం గంటలు కూడా కొడుతుంది. అర గంటకోసారి గంట కొడుతూనే ఆ సమయాన్ని బట్టి అన్ని గంటలు కొడుతుంది.

## రెండు రాళ్లే !!

ఒకటి, మూలవిరాట్టై గర్భగుళ్లో పూజలందు కుంటుంది.
రెండవది,గుడిముందు గడపై భక్తుల కాళ్లకు అడ్డొస్తోంది.
ఎందుకీ తేడా ? నేను చేసిన తప్పేమిటి ?
నిన్ను మొక్కడం ఎందుకు ? నన్ను తొక్కడం ఎందుకు ? అడిగింది గడప.

'మిత్రమా..... గుర్తుందా ? ఒకప్పుడు మనిద్దరం ఒకే కొండమీద ఉండేవాళ్లం. ఒక మహాశిల్పి మన కొండకొచ్చాడు. శిల్పంగా మలిచే ప్రయత్నంలో, ఉలితో ఒక్కదెబ్బ వేయగానే నొప్పి తట్టుకోలేక నువ్వు కుప్ప కూలిపోయావు. నేను మాత్రం నిబ్బరంగా నిలబడ్డాను. దేవతామూర్తిగా రూపుదిద్దు కున్నాను. ఆ గాయాల్ని అనుభవించిన ఫలమే ఇది...' వివరించింది విగ్రహం.

వైఫల్యమంటే, పోరాటంలో ఓడిపోవడం కాదు పోరాడే ప్రయత్నమే చేయకపోవడం !..

# ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ

# జీవనప్రస్థానం

**(జననం 27.09.1915, నిర్యాణం 21.09.2012)**

## జననం మరియు బాల్యం

స్వర్గీయ ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ రాష్ట్రములోని అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలుకాలో గుట్టలు, ఆడవి ప్రాంతములో యున్న మారు మూలలో యున్న వాంకడి అను చిన్న గ్రామములో మధ్యతరగతి పద్మశాలి కుటుంబములో తండ్రి కొండా బాపూజీ తల్లి కొండా అమ్మక్క అను దంపతులకు తేది 27.09.1915వ రోజు జన్మించెను. అతనికి నలుగురు అన్నదమ్ములు మరియు ఒక తోబుట్టు అక్క యున్నది. బాపూజీ తల్లిదండ్రులకు నాలుగవ సంతానం కొండా లక్ష్మణ్ గారి తండ్రి బాపూజీ పెద్దగా చదువుకోలేదు కాని ప్రయివేటు పద్దతిలో ఉర్దూ భాష నేర్చుకున్నాడు. నైజాం రాజ్యములో ఉర్దూ భాష అధికారభాష మరియు కార్యాలయ వ్యవహార భాషగా అనుమతి పొందినది. తర్వాత అతడు పార్శిభాష కూడ నేర్చుకున్నాడు. కావున అతనికి నైజాం సర్కార్ పాలనలో తపాల కార్యాలయము (పోస్టు ఆఫీసు)లో పోస్టుమన్ ఉద్యోగం దొరికినది అతడు పనిచేసే పద్ధతి, పట్టుదల, కార్యక్షమత యున్నందున అతనికి అతి తక్కువ కాలములో క్లర్క్ (గుమాస్తా) గా ప్రమోషన్ దొరికినది. అతడు 55 సంవత్సరముల వయస్సులోనే పదవి విరమణ పొందాడు. కొండా లక్ష్మణ్ చిన్నతనము అనగా 3 సంవత్సరముల వయస్సులో యున్నపుడే తల్లి అమ్మక్క పరమపదవి చెందినది. అయినను లక్ష్మణ్ మీద తండ్రికి అతి ప్రేమ యున్నందున తల్లిలేని లోటు కనిపించకుండ పెంచినాడు. కాని కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఏమంత బాగుగా లేనందున చాలి చాలని జీతముతో సంసారము గడపటానికి ఎంతో దర్భర పరిస్థితి యుండేది. అయినను తండ్రి అందరిని చదివించి సంస్కార వంతులను చేసాడు.



## మాధ్యమిక విద

లక్ష్మణ్ గారి తండ్రికి పదే పదే బదిలీలు జరుగు చున్నందున మరియు ఆర్థిక పరిస్థితులు బాగుగా లేనందున అతని విద్యకు ఆలస్యం జరిగినది. మొదటి తరగతి మరియు మూడవ తరగతి విద్య ఆసిఫాబాద్‌లో జరిగినది. రెండవ తరగతి మరియు నాలుగవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువు రాజూర మాణిక్ గఢ్, చంద్రాపూర్ జిల్లా (మహారాష్ట్ర)లో జరిగినది. 1935వ సంవత్సరములో తన వయస్సు 20 సంవత్సరములు యున్నపుడు ఏడవ తరగతిలో ఉత్తీర్ణుడైనాడు. స్కూలులో క్లాసులో ఒక తెలివిగల విద్యార్థుడుగా, బుద్ధి మంతుడుగా, పట్టుదల గలవాడుగా గుర్తింపు యుండేది. అతనికి గణిత శాస్త్రములో ప్రత్యేకమైన అభిరుచి యుండేది.

చిన్న తనములోనే ఎన్నో తెలివి తేటలు అందరిలో ప్రత్యేకమైన గుర్తింపు పొందు నాయకుని లక్షణములు కనబడేవి. అందుకే అతడు అయిదవ తరగతి నుండియే క్లాసులో మానిటర్‌గా యుండేవాడు. అతని వయస్సుగల మిత్రులు తాత్యాజీ బాకే మరియు అంభాదాస్ రావులు హైద్రాబాదులో చదువు కొనుచుండిరి. వారి ప్రోత్సాహముతో ముందు చదువు హైద్రాబాద్‌లోనే చదువుకోవలయునని నిర్ణయించుకొని తండ్రి ఆశీర్వాదముతో హైద్రాబాద్‌కు పోయెను. 1938వ సంవత్సరములో తన 23వ వయస్సులో మెట్రిక్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణుడయినాడు. తండ్రికి ఎంతో ఆనందము కలిగి కుమారున్ని ప్రశంసించెను.

## మహాత్మగాంది దర్శనం

బ్రిటిష్ సర్కార్ జులుమ్ పరిపాలనకు విరుద్ధంగా ఉప్పు సత్యాగ్రహ అందోళన గురించి ప్రచారము చేయుటకు మహాత్మగాంధి 1931వ సంవత్సరములో చంద్రపూర్‌కు వచ్చేది యుండెను. కాని నైజాం సర్కార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యా యులు గారలు నైజాం రాజ్యం సరిహద్దు ప్రాంతందాటి చంద్రపూర్‌కు పోయెటందుకు కఠిన భంధనము చేసిరి. అపుడు లక్ష్మణ్ గారి వయస్సు 16 సంవత్సరములు యుండెను. అతడు రాజూరా (మాణిక్‌గఢ్)లో నాలుగవ తరగతి చదువు చుండెను తన స్నేహితులతో చర్చించి మహాత్మగాంధిని దర్శించు కొనుటకు, చంద్రపూర్ పోవుటకు ఉపాయం యోచించెను. తగు ఏర్పాటు చేసుకొనెను. నైజాం రాజ్యం సరిహద్దు ప్రాంతము మీద పహారా (కాపలా) యుండే సీమ రక్షక భటుల దృష్టి మళ్లించి రాజూర (మాణిక్‌గఢ్) నుండి చంద్రపూర్ సుమారు 25 కిలో మీటర్ల దూరము నడచిపోయి గాంధీజీ దర్శనం చేసుకొనెను.

అక్కడ జరిగిన అన్ని కార్యక్రమములలో పాల్గొని మహాత్మగాంధి ఉపన్యాసమునకు ఆకర్షితుడైనాడు అపుడే అతనిలో ఆలోచన, ఆవేదన, మనస్సులో నిండి పోయెను దేశ సేవకు స్పూర్తి కలిగెను. గాంధీజీ ఆశయాలు, ఉద్దేశ్యముల కొరకు, దేశము కొరకు ఏమైన చేయవలయునని తన మనస్సులో ధృడ సంకల్పము కలిగెను. గాంధీ టోపి చూసి ఎంతో ప్రభావితుడాయెను తన తెల్ల ఫైంట్ కత్తిరించి స్వంతముగా తన చేతులతో గాంధీ టోపి కుట్టుకొని 1931వ సంవత్సరము నుండి పెట్టుకొని చదువు అయిపోయె వరకు పెట్టుకొనే వాడు.

## ఆటల పోటీలు మరియు బహుమతులు

చిన్నతనమునుండియే శరీర పుష్టి ధృడంగా యుండేది. చదువుతో పాటు ఆటలలో కూడ మందంజ యుండేవాడు. రాష్ట్రీ య ఆటలు అతనికి ప్రత్యేక ఆకర్షణ యుండేది. పాఠశాలలోహాకి మరియు ఫుట్‌బాల్ టీమ్‌కు లీడర్ (కెప్టన్)గా యుండి అనేక పోటీలకు నేతృత్వం వహించిరి. మరియు వాలీబాల్, బ్యాడ్మిం టన్, టెన్నిస్, క్రికెట్ కూడ ఆడుచుండెవాడు. పాఠశాల జీవనములో అనేక బహుమతులు గెలుచుకున్నాడు. చిన్న తనము నుండియే క్రమము తప్పకుండ వ్యాయామము చేసేవాడు వ్యాయామశాలకు పోయి కుస్తీ (మల్లయుద్ధం) నేర్చుకొనేవాడు మల్లయుద్ధము (కుస్తీ) పోటీలలో పాల్గొనే వాడు. హైద్రాబాద్ వచ్చిన తర్వాత కూడ క్రమము తప్పకుండ వ్యాయామ శాలకు పోయి వ్యాయామం చేసేవాడు. ఉద్యోగం చేస్తున్నపుడు కూడ హైద్రాబాద్‌లో యున్న హనుమాన్ వ్యాయామ శాలకు పోయేవాడు.

1939 నుండి 1042వ సంవత్సర ప్రాంతములో ప్రత్యేక వాద-వివాద (వకృత్వ) పోటిలలో పాల్గొనెవాడు. ప్రతి పోటీలలో అతనికి ప్రత్యేక బహుమతి దొరికేది. అతడు మంచి వాద-వివాదలో గట్టి పట్టు కలవాడు అతనికి మంచి సంభాషణ శైలి యుండేది. అతడు ప్రవక్తగా పేరు పొందినాడు

## ఉన్నత విద్యాభ్యాసము

యువ లక్ష్మణ్ గారి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగానే యుండెను. తపాల కార్యాలయము (పోస్టఫీస్)లో మంచి ఉద్యోగం చేసి ఇంటి ఆర్థిక పరిస్థితికి తోడ్పడ వలయునని తండ్రిగారి ఆఖరి కోరిక యుండెను. కాని తండ్రి గారి ఆలోచనకు తను ఏమాత్రం సమ్మతి లేకుండెను ఎట్టి పరిస్థితులోనైన ఉద్యోగం చేయకూడదని నిర్ణయించు కున్నాడు. బావికాలములో రాబోవు పరిస్థితుల కనుగుణముగా మనస్సులో ఎన్నో ఊహాలు ఊహించి కోనే వాడు హైద్రాబాద్‌కు పోయి పెద్ద చదువులు నేర్చుకొన వలయునని నిశ్చయించుకున్నాడు. దానికి తండ్రి ఆర్థిక పరిస్థితి ప్రభావము వలన సమ్మతి లేకుండెను. తండ్రి మనసు మార్చుటకు కఠినమైన నిర్ణయము తీసుకొని అన్న పానీయములు స్వీకరించకుండ ఉపవాసములు చేసెను. చివరకు తండ్రి కుమారు ని దీక్ష, పట్టుదల, విద్యపై యున్న విశ్వాసము, సంకల్పమునకు తలొగ్గి పుత్ర ప్రేమతో అతి కొద్ది రూపాయల ఖర్చుతో పై చదువుల కు పంపించ గలనని ఒప్పుకొనిరి. తన ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాతనే హైద్రాబాదు విడచి స్వగ్రామమునకు పోవలయునని మనస్సులో నిశ్చయించు కున్నాడు. ప్రియమైన తండ్రి గారి ఆశీర్వా దం తీసుకొని హైద్రాబాద్ చేరుకొని సిటి (పట్టణం) మొత్తం తిరిగి చూశాడు. తన మెట్రిక్ తరగతి పాత పుస్తకములు అమ్మినాడు స్నేహితుల నుండి ఆర్థిక సహాయం పొందినాడు. 1938వ సంవత్స రములో హైద్రాబాద్‌లోని సిటికాలేజ్ (కళాశాల)లో ఇంటర్ విజ్ఞాన శాస్త్రములో ప్రవేశం తీసుకున్నాడు. ఉపాధ్యాయులు మరియు స్నేహితుల సహకారముతో కొంత మంది విద్యార్థుల కు విద్యాభో ధన చేసేవాడు. కాని చదువుకుంటు మరల తోటి విద్యార్థులకు భోధించుటకు సమయం సరిపోక తన విద్య కుంటుప డుట వలన సిటీ కాలేజీలో విజ్ఞాన శాస్త్రము మధ్యలోనే విడచి పెట్టడం జరిగింది.

- మిగాతా తర్వాత భాగములో

# PADMASHALI YUVAK SANGH PRE-PRIMARY SCHOOL

## పద్మశాలి యువక సంఘం ప్రీ-ప్రైమరి స్కూల్

## पद्मशाली युवक संघ प्री-प्राईमरी स्कूल

41, S. J. Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai-400 014. ✆ : 2413 3543 / 2410 9648.

Website : www.padmashaliyuvaksangh.org

E-mail : padmashaliyuvaksangh@gmail.com

*Lamp of Knowledge will light the World*

***This Year we started Play Group***

- Pre-Primary School with a Child Psychologist
- Beautiful Interior Painting with Pictures
- Air Conditioned Classroom
- Development Toys & Equipments
- Celebrating All the Festivals & Events
- Teaching Playway method
- -e classes with Audio-Video Technology

**Play Group**

**Nursery**

**Junior Kg**

**Senior Kg**

**Amissions are started**

**Limited seats are available**





**Venkateshwarlu Potlabattini**
**Development Officer**
Mob.: +91 98929 20762

మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!

# శ్రీరామ్ చిట్స్

శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
నం. 4, 5, & 6, రెండవ అంతస్తు, తక్షశిల కో.హౌ.సా. లిమిటెడ్
గోకుల్‌దాస్ మహాదేవ్‌దాస్ పాస్తా రోడ్, చిత్ర సినిమా దగ్గర,
దాదర్ (తూ.), ముంబయి - 400 014.
ఫోన్ - **+91 (022) 4077 9666**



# Shriram Chits

Wise Investments Wise Borrowing

**EMPOWERING PEOPLE THROUGH PROSPERITY**

## Shriram Chits (Maharashtra) Ltd.,

**No. 4,5, & 6, 2nd Floor, Takshashilla CHS Ltd.,**
**Gokuldas Mahadevdas Pasta Road, Near Chitra Cinema**
**Dadar (E), Mumbai - 400 014,**
**Tel.: +91 (022) 4077 9666**